నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com

## ప్రభుత్వ భూముల సేకరణ



**నవతెలంగాణ-మిర్యాలగూడ**

మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను సేకరిస్తున్నట్టు తహసీల్దార్ హరిబాబు తెలిపారు. మంగళవారం మండలంలోని రాయిని పాలెంలో సర్వేనెంబర్ 414లో 2.10 గుంటల ఇళ్లస్థలాల కోసం ప్రభుత్వ సేకరించిన భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సర్వే నెంబర్ 71 లో 25 గుంటల ప్రభుత్వ భూమిని పరిశీలించామని, అదేవిధంగా ఆలగడప గ్రామ సర్వేనెంబర్ 795లో 7.12 గుంటల పట్టా భూమి గతంలో ఇళ్లస్థలాల కోసం సేకరించారని, ఆ భూములను పరిశీలించినట్లు తెలిపారు. ప్రభుత్వం సేకరించిన భూములలో ఇండ్లు లేకపోవడంతో వాటిని రద్దు చేసి ఆ భూములను ఏదైనా ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించేందుకు పరిశీలిస్తామని తెలిపారు.

## క్షయ నిర్ధారణ పరీక్ష కేంద్రం తనిఖీ

**నవ తెలంగాణ- నకిరేకల్**



నకిరేకల్ ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక క్షయ నిర్ధారణ(తెమడ) పరీక్షల కేంద్రాన్ని జిల్లా క్షయ నివారణ అధికారి డా.కె.కళ్యాణ్ చక్రవర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో జరుగుతున్న పరీక్షల తీరు, ఎన్ని నమోదు అవుతున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ యాసారపు రామ కృష్ణ, జిల్లా టిబి ఫార్మాసిస్ట్ రఘురాం రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

## రైతాంగం మద్దతుతోనే..
# తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

- మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి
- హైకోర్టు అనుమతితో సాఫీగా సాగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నా
- నల్లగొండ లో కేటీఆర్ రైతు మహాధర్నా..తో కార్యకర్తల్లో పెరిగిన జోష్



**నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి**

తెలంగాణలో కరెంట్ ధరల పెంపను ఒప్పుకోను అని చెప్పి కేసీఆర్ రాజీనామా చేశారు...తెలంగాణ రాష్ట్రం రైతాంగం మద్దతుతో ఏర్పడిందని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రం క్లాక్ టవర్ సెంటర్లో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన పోరాటం నుంచి ఇప్పటి వరకు రైతులే మద్దతుగా నిలిచారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసంకెసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదాలతో తెలంగాణ సాధించారని గుర్తు చేశారు.రాష్ట్రం వచ్చాక ప్రజల కోరిక మేరకు అధికారం చేపట్టారన్నారు. కేసీఆర్ రైతులను రాజులను చేసి దేశంలోనే అగ్రస్థానలో నిలబెట్టారని చెప్పారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇచ్చిన హామీలను నెరవేర్చమని నిలదీస్తే కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారన్నారు. అయినా కేసీఆర్ ఆదేశాలతో కేటీఆర్ రైతుల నల్లగొండ కు వచ్చారని చెప్పారు.. కేసులు పెట్టినంత మాత్రాన నల్లగొండ కుక్క మూతి నేతలకు మేము భయపడం అని అన్నారు. నల్లగొండ గడ్డ పోరాటాల అడ్డా అని ,నల్లగొండ యువత స్వాగతన్ని రైతుల స్వాగతన్ని కేటీఆర్ చూసారన్నారు."కేటీఆర్ కు రాహుల్ గాంధీ నే పోటీ ఇక్కడ జిల్లా నేతల గురుంచి కాదన్నారు.

**రైతు మహాధర్నా అరగంట ఆలస్యంగా ప్రారంభం**
**15 నిమిషాలు ముందే ముగింపు**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 14 నెలలు గడిచిన అమలు చేయకపోవడంతో నల్లగొండ జిల్లా కేంద్రంలో జంగు సైరన్ పేరుతో నిర్వహించాలి అని అనుకున్న రైతుల మహా ధర్నా ఒకసారి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వాయిదా





వేశారు. 22వ తేదీన ధర్నా నిర్వహిస్తున్నామని ప్రకటించినందుకు క్లాక్ టవర్ సెంటర్లో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని అధికారులు అనుమతి నిరాకరించారు. దీంతో రైతుల మహా ధర్నాకు అనుమతి ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించి 28న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించుకోవచ్చు అని అనుమతి ఇచ్చింది. హైకోర్టు నుంచి అనుమతి పొందిన బి.ఆర్ ఎస్ నాయకత్వం సోమవారం అర్ధ రాత్రి నుంచే ఏర్పాట్లను చేసినప్పటికీ 11 గంటలకు క్లాక్ టవర్ సెంటర్లో ప్రారంభించాల్సిన ధర్నా అర్ధగంట ఆలస్యంగా ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు మధ్యాహ్నం వరకు వస్తూనే ఉన్నారు. కేటీఆర్ ధర్నా సుభాస్థలికి ఒంటిగంట 15 నిమిషాలకు చేరుకున్నారు. రెండు గంటల వరకు జరగాల్సిన ధర్నా కాస్త కేటీఆర్ వచ్చిన అర్ధగంటలోనే మధ్యాహ్నం 1 గంటా 45 నిమిషాలకు ముగిసింది.

**సాఫీగా సాగిన రైతు మహాధర్నా**

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 22న జరగాల్సిన రైతు మహా ధర్నా అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో హైకోర్టు అనుమతి పొంది మంగళవారం జరిగిన మహాధర్నా సాఫీగా సాగింది. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తోరణాలు ఫ్లెక్సీలతో ముస్తాబు చేశారు. ఈ ధర్నాకు బీఆర్ఎస్ నాయకులు , రైతులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలివచ్చారు. పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది.

**కేటీఆర్ రాకతో కార్యకర్తల్లో పెరిగిన జోష్...**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని బీఆర్ఎస్ చేపట్టిన జంగు సైరన్ రైతుల మహా ధర్నా కార్యక్రమానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కావడంతో కార్యకర్తల్లో జోష్ పెరిగింది. సభా ప్రాంగణంలో ఫ్ల కార్డులు, ప్రత్యేకంగా ముద్రించిన పోస్టర్లు, రైతులకు ప్రభుత్వం ఇస్తా అన్న రైతు భరోసా సకాలంలో చెల్లించకపోవడాన్ని పలు నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. నల్లగొండ పట్టణంలో భారీగా ధర్నా కోసం ఫ్లెక్సీలు కటౌట్లు, క్లాక్ టవర్ సెంటర్లో తోరణాలతో గులాబీమయం చేసి కార్యకర్తల్లో జోష్ నింపారు. కేటీఆర్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులతో మాట్లాడారు, జిల్లాలో పలుచోట్ల బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణలు చేశారు.

**కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దోచుకోవడం తప్ప చేసిందేమీలేదు**

**వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు చేయాలి**

**క్లాక్‌టవర్** : గత కేసీఆర్ పాలన రామరాజ్యం అని, రేవంత్‌రెడ్డి పాలన రావాణ రాజ్యమని, కోమటిరెడ్డి వెంకటరెడ్డి దోచుకోవడం దాచుకోవడం తప్ప నలగొండకు అభివృద్ధి చేసింది ఏమీ లేదని

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్; గొంగిడి సునీత, బొల్లం మల్లయ్యయాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, నోముల భగత్‌యాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి విమర్శించారు. క్లాక్‌టవర్ సెంటర్‌లో నిర్వహించిన రైతు మహాధర్నాలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 417 రోజులై 417 రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దేడిచిన వ్యవసాయం చరిత్రలో బాగుపడలేదన్నారు. ప్రజా పాలన కాదు పంగనామ పాలన అని, కనీసం రైతు అకాల మరణం చెందితే రూ.5 లక్షలు ఇచ్చే దుస్థితి కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటిరెడ్డి వెంకట్‌రెడ్డి పొద్దున ఒక మాట సాయంత్రం ఒక మాట కోమటిరెడ్డి మాట్లాడుతున్నారని రైతుబంధు అడిగేటోని చెప్పు తీసుకొని కొట్టండి అని కోమటిరెడ్డి గతంలో కోమటిరెడ్డి మాటలు గుర్తు చేశారు. కేసీఆర్ కాళేశ్వరం కట్టి భూగర్భ జలాలను పెంచాడని, కాంగ్రెస్ మాత్రం ఢిల్లీకి మూటలు తప్ప మరొకటి ధ్యాస లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ మాజీ స్పీకర్ మధుసూదనా చారి సత్యవతి రాథోడ్, నాయకులు బోనగిరి దేవేందర్ కరీం పాషా కట్ట శ్రీను, బొమ్మరబోయిన నాగార్జున జమాల్ ఖాద్రి ు తదితరులు పాల్గొన్నారు

**దొంగల చేతివాటం**

నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మహాధర్నా సందర్భంగా దొంగలు చేతివాటం చూపించారు. అక్కడికి వచ్చిన రోడ్డుపక్కన నిలబడిన మెడలో ఉన్న గొలుసులను అపహరించారు. ఎస్పీ ఆఫీస్ కు కూత వేటు దూరంలో దొంగలు వరుస చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డారు. రోడ్డు పక్కన నిలబడి ఉన్న అరుగురి మెడలో బంగారు గొలుసులు,పలువురి సెల్ ఫోన్ లు లాక్కొని పారిపోయారు. టు టౌన్ పోలీసుల అదుపులో ఒక నిందితుడు ఉన్నట్టు సమాచారం.

## యూరియాను బ్లాక్‌లో అమ్మితే లైసెన్సులు రద్దు

- యూరియాకు కృత్రిమ కొరత సృష్టించవద్దు
- జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు
- కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి**

నల్గొండ జిల్లాలో ఫర్టిలైజర్ షాపుల దుకాణాల యజమానులు యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె కనగల్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎవరైనా ఫర్టిలైజర్ దుకాణదారులు యూరియాను బ్లాక్‌లో విక్రయించినట్లయితే ఆ షాపుల లైసెన్సులను రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు .రైతులు సాగు చేస్తున్న భూముల వివరాల ఆధారంగా ఏ పంటకు ఎంత యూరియా అవసరమో అంతమేరకు సరఫరా చేయాలని చెప్పారు. యూరియా సరఫరా విషయంలో వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు గట్టి నిఘా ఉంచాలని, ఫర్టిలైజర్ దుకాణాలను తరచు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరతలేదని, అవసరమైనమేర యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా నిల్వలను, సరఫరా వివరాలను కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్‌లో పరిశీలించారు.

**సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలి**

విద్యార్థులు బాగా చదువుకుని సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు . మంగళవారం నల్గొండ జిల్లా, కనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జెడ్పీహెచ్ఎస్ లో చేపట్టిన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లను ఆమె తనిఖీ చేసిన అనంతరం తొమ్మిదవ తరగతి, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలన్నారు . అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఇటీవల వైద్య ఆరోగ్య కేంద్రానికి పంపించిన సామగ్రిని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట తహసీల్దార్ పద్మ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్‌కు సన్మానం

**నవతెలంగాణ -క్లాక్ టవర్**



నల్గొండ జిల్లా కేంద్రంలో విద్యానగర్ కాలనీలో మంగళవారం 47వ మాజీ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ పదవీ కాలం ముగిసిన సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బుట్టిడ్డి వీరారెడ్డి అధ్యక్షతన కార్యదర్శి పంతులు శ్రీనివాస్ చకిలం వేణుగోపాల్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు గజమాలతో సత్కరించి పట్టు వస్త్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బుర్రీ శ్రీనివాస రెడ్డి, విశ్రాంత కలెక్టర్ చోల్లేటి ప్రభాకర్ , మాజీ కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్ రెడ్డి .ప్రదీప్ నాయక్ .మునాస వెంకన్న ,ఇతర కౌన్సిలర్లు కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమగాని శంకర్ గౌడ్, డాక్టర్ మనోహర్, పెద్దిచక్రపాణి, చామకూరి శ్రీరాములు ,మ్నేత్యూరు వెంకటేశ్వర్లు.డాక్టర్ అనంత రెడ్డి. కె.వీణారెడ్డి ,చకిలం సంధ్యారాణి, పుష్ప , తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**నవతెలంగాణ- చిట్యాల**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నాలుగు పథకాలను ప్రజలకు పంపిణీ చేయడంతో మండలంలోని వట్టిమర్తి గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వట్టిమర్తి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నర్రా మోహన్ రెడ్డి మాట్లాడుతూ వట్టిమర్తి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించినందుకు ఎమ్మెల్యే వేముల వీరేశంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, మేడి శ్రీను, మేడి వీరస్వామి, పల్లపు పిచ్చయ్య, చుక్క రాజు, తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

**నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్**

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం విద్యార్థులు స్వ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, విద్య మంత్రి ,ఎమ్మెల్యే ,కలెక్టర్, డీఈవో, ఎంఈవోలుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠాలను బోధించారు. విద్యాశాఖ మంత్రి గా తులసి ,ఎమ్మెల్యే గా ప్రియాంక ,కలెక్టర్‌గా కె పల్లవి, డీఈవోగా పి పల్లవి ,జీసిడిఓగా సౌజన్య,ఎంఆర్‌ఓగా సింధు ఎంఈవోగా శివాణి, సర్పంచ్ గా ఎన్ నందిని పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల ఎస్ఓ నందినితో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. ఎస్ఓ కవిత స్వపరిపాలన లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు పుష్పలత ,కృష్ణ వేణి ,హిమబిందు , బ్యూలారాణి , విమల , కవిత , సునిత నాన్ టీచింగ్ సిబ్బంది ఎండి వలియాబీ , రమణ , నాగజ్యోతి ,జ్యోతి , లింగమ్మ , రాధ ,వసంత ,పద్మ ,సంధ్యఏఎన్ఎం మల్లేశ్వరి ,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

**నవతెలంగాణ- నాగార్జునసాగర్**



నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు పలు విభాగాలలో ప్రశంస పత్రాలు అందుకున్నట్లుగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు . బీసీ గురుకుల పాఠశాలకు చెందిన స్వామి నవీన్ శరత్ లు నిర్వహించిన గణతంత్ర దినోత్సవం వేడుకలలో పేరెడ్ లో పాల్గొన్నారు . వీరితోపాటు భువనగిరిలో నిర్వహించిన రాక్ క్లైమింగ్ లో సందీప్ అనే విద్యార్థి ప్రశంసా పత్రాలను అందుకున్నారు . ఈ విభాగంలో ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు .

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను 'హస్తం' పాలు చేస్తున్న అధికారులు

- ఒక్కరోజు ఉపాధి పని చేయని వారు ఆత్మీయ భరోసాకు అర్హురాలు ఎట్లా అవుతారు..?
- కార్యదర్శి పై , కారోబార్ పై కలెక్టర్ ఫిర్యాదు చేసిన నాయకులు
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్

**నవతెలంగాణ- మునుగోడు**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధి కార్మికులకు భరోసాగా ఉండేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంను అధికారులు 'హస్తం' నేతల పాలు చేస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ ఆరోపణ చేశారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్కు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో జరిగిన అవకతవకలపై వినతి పత్రంను అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కల్వలపల్లి గ్రామపంచాయతీ కారోబారుగా పనిచేస్తున్న పగిడిమర్రి నరసింహ చారి , పంచాయతీ కార్యదర్శి ఆమోదంతో కారోబార్ భార్య పేరు మీద జాబ్ కార్డు తీయించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు అర్హులుగా ప్రకటించారని దారుణమని అన్నారు . ఒక్కరోజు ఉపాధి హామీ లో పనిచేయని వారికి జాబ్ కార్డు జారీచేసి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు అర్హురాలుగా గుర్తించడంతో గ్రామం లో చర్చనీయంగా మారింది . అర్హులైన లబ్ధిదారులకు అందించాల్సిన పథకాలను అధికారులు అర్హులను గుర్తించకుండా అధికార పార్టీ నేతల కుటుంబాలకు అందించడం ఏంటని ప్రశ్నించారు..? . గుంట భూమిలేని నిరుపేద కూలీలకు అందాల్సిన సంక్షేమ పథకాలు రెండు ఎకరాల 30 గుంటల భూమి ఉన్న వారికి ఇవ్వడంతో గ్రామ ప్రజలంతా తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శి పై , గ్రామపంచాయతీ కారోబార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో గ్రామస్తులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు శివర్ల వీరమల్లు , గ్రామ కార్యదర్శి వంటేపాక అయోధ్య , పార్టీ సభ్యులు వంటేపాక రమేష్ , ఎర్ర మహేందర్ తదితరులు ఉన్నారు.



## 30న ఎంపీడీవో కార్యాలయం ప్రారంభం

**నవతెలంగాణ - చండూరు**

గట్టుప్పల మండల కేంద్రంలో ఈ నెల 30న ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చిన సర్క్యులర్ ప్రకారం ఈనెల 30న ఎంపీడీవో కార్యాలయం ప్రారంభమవుతున్నట్లు గట్టుప్పల ఎంపీ ఓ ఇన్చార్జి మాధవరెడ్డి తెలిపారు. మంగళవారం చండూర్ ఎంపీడీవో రామిరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, గ్రామ శాఖ అధ్యక్షుడు యాదయ్య తో కలిసి మండల కేంద్రంలోని ఉన్న ఓ భవనాన్ని పరిశీలించారు. మండల అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నట్లు అని తెలిపారు. కార్యాలయంలో పూర్తిగా అధికారులతో ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో గట్టుప్పల్ ఎమ్మార్వో రాములు, దండు యాదగిరి రెడ్డి, పగిల శంకర్, గ్రామ సెక్రెటరీ షఫీ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## యాదయ్య కుటుంబానికి అండగా ఉంటాం

**నవతెలంగాణ- మునుగోడు**

మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు



భీమనపల్లి యాదయ్య ఇటీవల అనారోగ్యానికి గురి మృతి చెందడంతో మంగళవారం గ్రామంలోని కార్యకర్తలు ఆ కుటుంబాన్ని పరామర్శించి 18 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదయ్య కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డోకూరు వేణుగోపాల్ రెడ్డి , నెల్లికంటి యాదయ్య, వీరమల్ల పురుషోత్తం, మొగుదాల శ్యామల , దాసరి శ్రీశైలం, దాం శంకర్ , డాక్టర్ వెంకటేశం, వీరమల్ల క్రాంతి, గ్రామ శాఖ అధ్యక్షులు బోయపర్తి సురేందర్ , ఎడ్ల రామలింగయ్య, సూర శంకరయ్య, రమేష్ , సాయిలు, వసంత్ గౌడ్ , వీరమల్ల కాశయ్య, సూర రమేష్, బూస నరసింహ, బోయపర్తి సైదులు, జీడిమెట్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 3 నుండి 9 వరకు మండల స్థాయి కబడ్డీ పోటీలు

**ఎస్సై డి. క్రాంతి కుమార్**

**నవతెలంగాణ- నార్కట్ పల్లి**

నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ -యువతేజం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువత యొక్క క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు ఫిబ్రవరి 3 నుండి 9 వ తారీఖు వరకు మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లునార్కట్ పల్లి ఎస్ఐ. డి. .క్రాంతి కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా 5000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 2500 రూపాయలు, తృతీయ బహుమతిగా 1500 రూపాయలు అందజేసి మండల స్థాయిలో గెలిచిన జట్లను ఫిబ్రవరి 10 వ తారీఖు నుండి 16 తారీఖు వరకు జరగబోయే డివిజన్ స్థాయికి ఎంపిక చేస్తామని ఆసక్తి గల అభ్యర్థులు స్థానిక పోలీస్ స్టేషన్లో తమ జట్ల పేర్లను ఫిబ్రవరి 2 వరకు నమోదు చేసుకోవాలని కోరారు.

## బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన కేటీఆర్

**నవతెలంగాణ- చిట్యాల**



రైతు మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి నల్లగొండకు వెళుతున్న క్రమంలో మంగళవారం ఉదయం చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామం వద్ద జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డులో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దూదిమెట్ల బాలరాజు, పొన్నం లక్ష్మయ్య మెండే సైదులు, ఆర్రూరి శ్రీశైలం, ఆగు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం

**నవతెలంగాణ -నకిరేకల్**



నకిరేకల్ మున్సిపాలిటీ లో మంచినీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు మంగళవారం పట్టణంలోని తొమ్మిదో వార్డులో పబ్లిక్ వాటర్ ఇండ్లలోకి సరఫరా కావడం కాకపోవడంతో ఆ ప్రాంతంలో మునిసిపల్ చైర్మన్ పరిశీలించి పైప్ లైన్ సరి చేయాలని వాటర్ సరఫరా సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట ఫిట్టర్ ఇబ్రాహీం, పంప్ ఆపరేటర్ సుధాకర్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-నూతనకల్

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, ప్రజాయుద్ధ నౌక గద్దర్‌పై కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో బండి సంజయ్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ నిరసనలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఇందిరమ్మ పేరు పెట్టడం ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ కు పద్మ అవార్డు పేరును ప్రతిపాదించడం పట్ల సంజయ్ చేసిన అనిచిత వ్యాఖ్యానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చురకంటి చంద్రారెడ్డి కాంగ్రెస్ నాయకులు,, బండపల్లి సాగర్ ,గాజుల వెంకటయ్య,బాణాల మల్లారెడ్డి, బద్దం వెంకటరెడ్డి బోల్క సైదులు,వెంపల్లి కోటిరెడ్డి, లావుద్యా శ్రీధర్ నాయక్ పాల్గొన్నారు.

## అంజయ్య యాదవ్ మృతి బాధాకరం



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహ్మా స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ తండ్రిగారైన అంజయ్య యాదవ్ మృతి బాధాకరమని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌లు అన్నారు. మంగళవారం స్థానిక రామ్మూర్తి నివాసంలో అంజయ్య పార్థివ దేహంపైన వారు వేర్వేరుగా పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,మాజీ కౌన్సిలర్లు,ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత వహించాలి



- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలకు లబ్దిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకత వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరే విధంగా అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. అంతకుముందు కస్తూరిబా గాంధీ బాలికల విద్యా నిలయం ఆకస్మికంగా తనిఖీ చేసి మౌలిక సౌకర్యాల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ ప్రభుత్వం ప్రతిపాదించిన భోజన మెనూ పాటించాలని పాఠశాల ప్రత్యేక అధికారిని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. విద్యుత్ సౌకర్యం సరిగ్గా లేనందున వెంటనే నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి అంతరాయం లేకుండా విద్యుత్తును సప్లై చేయాలని విద్యుత్ శాఖ ఏఈ ని ఆదేశించారు. మండల మహిళా సమైక్య శాఖలో మహిళా సంఘాలు తీసుకున్న శ్రీనిధి రుణాల రికవరీలో వహిస్తున్న నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణాలను ఇప్పించుట మాత్రమే బాధ్యత కాదని తిరిగి వసూలు చేసే బాధ్యత విఓఎలపై ఉన్నదని సీసీలు నిరంతరం పర్యవేక్షణలో ఉంటూ రుణాల వసులకు కృషి చేయాలని అన్నారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు మండల ప్రత్యేక అధికారి బాలు ఎంపీడీవో సునీత, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్ ఆకస్మిక పర్యటన.. పలు శాఖలపై సమీక్ష**



**మద్దిరాల:** కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మండలంలో మంగళవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తహశీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డిలతో కలిసి వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిరంతరం గ్రామాల్లో పర్యటించి ప్రజలకు కావలసిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పనులపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయేది వేసవి కాలం అని నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు వడ్డాణం కిరణ్ ప్రభుత్వం అందిస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు ఇవ్వాలని, బస్సు సౌకర్యం లేని గ్రామాలకు బస్సు సౌకర్యం కలించాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ రమేష్, మండల ప్రత్యేక అధికారి నాగయ్య, ఏఓ అనీసారూహి ఎంఈఓ వెంకట నారాయణ, ఐబిడిఇ హరికృష్ణ, ఎంపీఓ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు మహిళా విభాగం కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో భాగంగా తెలంగాణ, రాష్ట్ర మాలమహానాడు ఆదేశానుసారం ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూల తీర్పు రివ్యూ పిటీషన్ దాఖల కొరకు మాల మహానాడు సూర్యాపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ, సూర్యాపేట కో కన్వీనర్ గంట యాకూబ్, తుంగతుర్తి నియోజకవర్గం కన్వీనర్ చింతపల్లి శేఖర్, తిరుమలగిరి మండల అధ్యక్షులు గంట సందీప్, ఉపాధ్యక్షులు, పెరుమండ్ల జానీ, మున్సిపాలిటీ అధ్యక్షుడు గంట లక్ష్మణ్ గౌరవ సలహాదారులు మద్దెల ప్రభుదాస్ (చిన్ని), గంట సాల్మన్, సుమంత్, జాన్సన్,,ఆధ్వర్యంలో మంగళవారం తిరుమలగిరి మున్సిపాలిటీ మాల మహానాడు మహిళా విభాగం కమిటీని ఎన్నుకున్నారు. వీరిలో గౌరవ సలహాదారులు మద్దెల అపరంజమ్మ, తిరుమలగిరి మున్సిపాలిటీ శాఖ అధ్యక్షరాలు కాటమల్ల సుకన్య, ఉపాధ్యక్షురాలు గంట కవిత, ప్రధాన కార్యదర్శి అల్లె పుష్ప,కార్యదర్శి కాటమల్ల జయప్రద,కోశాధికారి ఓస కవిత, కార్యవర్గ సభ్యులు పెరమళ్ళ సంతోష, గంట జయశీల, నాగలక్ష్మి, ఓస పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

- ప్రధాన ఉపాధ్యాయులు ఎం ఉదయశ్రీ

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 2 ప్రధాన ఉపాధ్యాయులు ఎం ఉదయశ్రీ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ నెంబర్ టు పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. స్వపరి పాలన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం వేషధారణలో ఉన్న విద్యార్థి నర్సింగోజు హరిచారి రోడ్డు షో ద్వారా ప్రజలకు అభివాదం చేస్తూ పాఠశాలకు రావడం పలువురిని ఆకర్షించింది. అదేవిధంగా ఎమ్మెల్యేగా కడారి లక్ష్మీప్రసన్న, కలెక్టర్గా తుర్క విక్షిత, ప్రధానోపాధ్యాయులుగా అక్షయ ల వేషధారణ ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసలు పొందారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీకృష్ణ అంగతి వెంకన్న, రమేష్, శ్రీనివాసరావు, కర్ణాకర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, లలిత, అరుణ ,దివ్య పాల్గొన్నారు.

## నూతన చెక్‌పోస్ట్ ప్రారంభం



నవతెలంగాణ-నేరేడుచర్ల

వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల పరిధిలోగల చిల్లేపల్లి కంటైనర్ చెక్‌పోస్ట్‌ను మార్కెట్ చైర్‌పర్సన్ శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమములో వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, సభ్యులు మచ్చ శ్రీను, అని రెడ్డి మధుసూదన్ రెడ్డి, దండ సంజీవరెడ్డి, యలం చెర్వు బాల రెడ్డి మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల కార్యదర్శి శ్రీమతి సన్నీ సూపర్వైజర్ ఎండి సమియుద్దిన్ మరియు మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కుట్టుమిషన్లు, సైకిళ్ల పంపిణీ



నవ తెలంగాణ-సూర్యాపేట

నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు వారికి కుట్టు మిషన్లు, సైకిళ్లను పంపిణీ చేయడం జరుగుతుందని కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్ అధ్యక్షుడు వంగాల రత్న ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్ కార్యాలయంలో హెూప్ కేర్ సెంటర్ అండ్ కిట్ దా కింగ్ డం, వంగాల యేసు రత్నం ఫౌండేషన్ సహకారంతో నిరుపేద మహిళలకు 50 కుట్టు మిషన్లు నిరుపేద విద్యార్థులకు 50 సైకిళ్లను పంపిణీ చేసి మాట్లాడారు. కుట్టు మిషన్ల ద్వారా మహిళలు ఉపాధి పొంది కుటుంబానికి అండగా ఉండేలా ప్రతి సంవత్సరం కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. అవకాశాలను అందిపుచ్చుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బొజ్జ ప్రశాంత్, వంగాల లాజరస్, సంద్రపాటి లాజరస్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వాహనదారులు సరైన పత్రాలు కలిగివుండాలి

- ట్రాఫిక్ పట్టణ ఎస్సై సాయిరాం



నవతెలంగాణ-సూర్యాపేట

వాహనదారులు తప్పనిసరిగా ధ్రువ ప్రతాలను, డ్రైవింగ్ లైసెన్స్, కలిగి ఉండాలని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక ఖమ్మం ఎక్స్ రోడ్ వద్ద సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ధ్రువపత్రాలను దగ్గర ఉంచుకోవాలని అన్నారు.వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు వెంట తెచ్చుకోవాన్నారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను చెల్లించాలని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు.

## పరువు హత్యలతో ఏమీ సాధించలేరు

- టీజేయస్ రాష్ట్ర కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్

నవతెలంగాణ-సూర్యాపేట



మానవుల మధ్య ఉండే సంబంధాలను అర్థం చేసుకోవడంలో చైతన్యంలోపించి పరువు హత్యలు జరుగుతున్నాయని, వీటితో ఎవరూ ఏమీ సాధించలేరని టీజేయస్ రాష్ట్ర కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిచ్చెన మెట్ల కుల సమాజంలో ఉన్న వివక్షతల మూలంగా ఇప్పటికే సమాజంలో తారతమ్యాలు విషతుల్యం పెరిగి మానవీయ విలువలు తగ్గి కులం, మనుషుల మధ్య విభజనను తీసుకొచ్చిందని తెలిపారు. ఫలితంగా మానవుల మధ్య ఉండే సంబంధాలను అర్థం చేసుకోవడంలో చైతన్య లోపించిందని పేర్కొన్నారు. ఇలాంటి ప్రత్యేక సందర్భాల్లో సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పిల్లలమర్రిలో జరిగిన పరువుహత్య ఘటన నేపథ్యంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇది కేవలం ఒక సామాజిక వర్గం యువకుడి మరణం చుట్టూ తిప్పకుండా మొత్తం సమాజంలో మరో విషవృక్షంలా తయారవుతున్న ఇలాంటి సున్నిత అంశంపై సభ్య సమాజం చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మిర్యాలగూడ ప్రణయ్ ఘటనలో జరిగిన పరిణామాలను పరిశీలిస్తే అక్కడ హత్య చేసిన వారి కుటుంబం అంతా ఎంత చిన్నబిన్నమైందో అందరూ గమనించాల్సి ఉందని తెలిపారు. క్షణకాలిక తాత్కాలిక ఆవేశాలకులోనై ఇలాంటి సంఘటన పునరావృత్తం కాకుండా ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఫిబ్రవరి 2న బీసీ గర్జన బహిరంగ సభ

- బీసీ సంక్షేమ సమైఖ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు దరిపెల్లి వీరన్న

నవతెలంగాణ-నూతనకల్



ఫిబ్రవరి 2న వరంగల్‌లో జరిగే బీసీ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సమైక్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు దరిపల్లి వీరన్న మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేసిన బీసీ డిక్లరేషన్‌లో భాగంగా చట్ట సభలలో, రాజకీయంగా బీసీ సభలకు చెందాల్సిన రిజర్వేషన్ సాధించడం కోసం జరిగే సభ గురించి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తో హైదరాబాదులో చర్చించినట్లు తెలిపారు. ఇట్టి సభకి బీసీ విద్యార్థులు,మేధావులు, రాజకీయ పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## శాస్త్రవేత్తలతో పొలం పరిశీలన

- కోదాడ ఏడీఏ ఎల్లయ్య

నవతెలంగాణ-మునగాల



వరి నాటిన కొద్దిరోజులకే ఈనుతున్న పొలాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలతో పరిశీలన చేయిస్తామని కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్లయ్య తెలిపారు. మంగళవారం తాడువాయి గ్రామంలో పొలం ఈనుతుందని పిర్యాదు రావటంతో వరిచేనును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడ్వాయి గ్రామంలో జినెక్స్ కంపెనీకి చెందిన చిట్టి పొట్టి రకం విత్తనాలు నాటిన 45 రోజులకి ఈని కంకులు వస్తున్నాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి యాసంగి సీజన్‌లో ముందుగా వరి నాట్లు వేసిన పొలాల్లో ఇలా కొన్ని కంపనీలకు చెందిన సన్న గింజ రకాలకు ముందు గానే కంకులు రావడం జరుగుతుందని తెలిపారు. త్వరగా వరిలో కంకులు రావడం గల కారణాలను కనుగొనడానికి, ఇది విత్తన నాణ్యత లేకపోవడం వలన లేక లేక వాతావరణ పరిస్థితుల వలన జరిగిందా అనేది పూర్తి అంచనా కోసం శాస్త్రవేత్తలను రప్పిస్తామని చెప్పారు. ఆ పంట పొలాల ను పరిశీలన చేసిన తర్వాతనే వారిచ్చే తుది నివేదికను బట్టి త దుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.పంటను పరిశీలించిన వారిలో ఎఓ రాజు,వ్యవసాయ వి స్తరణ అధికారి భవాని, రైతులు కోలా ఉపేందర్, శివకృష్ణ, మహేష్, నాగయ్య పాల్గొన్నారు.

## ప్రమాదాలతో అప్రమత్తంగా వుండాలి

నవతెలంగాణ-మునగాల

ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోదాడ మోటార్ వెహికిల్ అధికారి షేక్ జిలాని అన్నారు. మంగళవారం న్యూ ప్రజ్ఞ హైస్కూల్లో రోడ్డు బద్రతపై విద్యార్థుల కు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు సతీష్ పాల్గొన్నారు.

# తొమ్మిది కేజీల గంజాయి స్వాధీనం

- అదుపులోకి ముగ్గురు నిందితులు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



నవతెలంగాణ-కోదాడటౌన్

9 కేజీల 345 గ్రాముల గంజాయిని మొతె పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కోదాడ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి మంగళవారం వివరాలను వెల్లడించారు. ఈనెల 27న ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు మోతె ఎస్ఐ యాదవేందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి మోతె మండల పరిధిలోని మామిళ్ళగూడెం శివారులోని సింగరేణి టోల్ ప్లాజా సమీపంలో గల బాల భాస్కర విజయరామరాజు వెంచర్‌లో ఉండగా అదే సమయంలో ఖమ్మం వైపు నుండి స్కూటీపై వస్తున్న ముగ్గురు వ్యక్తులు టోల్ గేటు వద్ద పోలీసులు ఉన్నారా లేదా అని చూడడానికి స్కూటీ ఆపగా అనుమానం కలగడంతో ముగ్గురు వ్యక్తులను ఎస్ఐ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిపారు. ముగ్గురు వ్యక్తులు ఏ1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన బుర్రం సాయికుమార్, ఏ2 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు కాలనీకి చెందిన గుండి మురళీకృష్ణ భద్రాచలం, ఏ 3 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజుపేట కాలనీకి చెందిన భాబోత్ పణికుమార్ ఈనెల 26న సాయికుమార్ మురళీకృష్ణ ఇద్దరు కలిసి భద్రాచలం నుండి సాయికుమార్‌కి గల హీరో స్కూటీపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డొంకరాయి గ్రామం వెళ్లి బసంత్ అనే వ్యక్తి దగ్గర 10 కిలోల గంజాయిని కిలో 2500 చెల్లించి ప్యాక్ చేసుకొని కాలేజీ బ్యాగులో పెట్టుకొని ఈనెల 27వ తారీఖున తెల్లవారుజామున భద్రాచలం నుండి వచ్చి పణికుమారును స్కూటీ ఎక్కించుకొని హైదరాబాదులోని దూల్ పేట ఏరియాలో ఎక్కువ ధర అమ్మెందుకు వెళుతున్న క్రమంలో మామిల్లగూడెం గ్రామ శివారులో గల సింగరేణి పల్లె టోల్ ప్లాజా పోలీసులు అనుమానంతో వారి వద్ద ఉన్నటువంటి బ్యాగ్‌ను తనిఖీ చేయగా బ్యాగులో నాలుగు ప్యాకెట్లను గుర్తించారు. వాటిని పరిశీలన చేయగా తొమ్మిది కేజీలకు పైగా గంజాయి ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. వాటితోపాటు రెండు సెల్ ఫోన్లను ఒక హీరో స్కూటీని స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ గా తరలించినట్లుగా డీఎస్పీ తెలిపారు. సాయి కుమార్‌పై ఇప్పటికే భద్రాచలం పోలీస్ స్టేషన్లో రెండు కేసులు పాల్వంచ పోలీస్ స్టేషన్లో ఒక కేసు ఎట్టిపాక పోలీస్ స్టేషన్లో ఒక కేసు లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు మొత్తం గంజాయి ఐదు కేసులు నమోదైనట్లుగా మురళీకృష్ణపై కూడా గతంలో ఒక కేసు నమోదు అయినట్లుగా తెలిపారు. మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, మోతే ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, ఐడి పార్టీ హెడ్ కానిస్టేబుల్ బాల్త్ శ్రీనివాస్, సతీష్ నాయుడు, ఎల్లారెడ్డి, బండి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నా భర్త నాకు కావాలి

- అత్తగారి ఇంటి ముందు కోడలి ధర్నా



నవతెలంగాణ-సూర్యాపేట

తన భర్త తనకు కావాలని ఓ మహిళ అత్తగారి ఇంటిముందు ధర్నాకు దిగింది. ఈ ఘటన మంగళవారం సూర్యాపేట పట్టణంలోని స్థానిక 9వ వార్డులోని ఎన్టీఆర్ కాలనీలో చోటుచేసుకుంది. బాధితురాలు భూపతి సరిత (రాజేశ్వరి) మాట్లాడుతూ.. 2023 ఫిబ్రవరిలో 9వ వార్డుకు చెందిన భూపతి నరేందర్‌తో తనకు వివాహం జరిగిందని తెలిపారు. అనంతరం తన భర్త తండ్రి మరణానంతరం ఆర్టీసీ కండక్టర్‌గా యాదగిరిగుట్ట డిపోలో నాలుగు నెలల క్రితం ఉద్యోగం వచ్చిందని ఆమె పేర్కొన్నారు. కాగా మరో వివాహం చేసుకుంటానని తనను నిత్యం వేధిస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. అత్త, మరిది, అత్త తమ్ముడు తనను గత మూడు నెలలుగా చిత్రహింసలకు గురి చేస్తున్నారని, ఎండలో నిల్చో పెట్టి, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఆరోగ్యం సరిగా లేదని భర్త ఇటీవల వైద్య పరీక్షలు కూడా నిర్వహించారని వైద్య పరీక్షలు సక్రమంగా రావడంతో అదనపు కట్నం తీసుకురావాలని తనను ఇంట్లోకి రాకుండా తాళం వేసుకుంటున్నారని ఆమె ఆరోపించింది. ఇప్పటికే తాను 15 లక్షల కట్నం, పది తులాల బంగారం తీసుకువచ్చానని ఇంకా అదనంగా కట్నం తీసుకురావాలని లేకుంటే ఇంకో వివాహం చేసుకుంటానని భర్త నరేందర్ వేధిస్తున్నాడని ఆమె పేర్కొంది. గత సంవత్సరం డిసెంబర్ ఆరో తేదీన విడాకుల కాగితాలు కోర్టు ద్వారా తనకు పంపడం జరిగిందని ఈనెల ఆరో తేదీన కోర్టుకు హాజరైన తాను విడాకులు ఇచ్చేది లేదని చెప్పినట్టు తెలిపింది. అందుకు గాను లాయర్‌ని నియమించుకొని పోరాటం చేసే విధంగా కోర్టు నుంచి అనుమతి తీసుకున్నానని పేర్కొన్నారు. అత్తింటివారు తనని ఇంట్లోకి రాకుండా తాళాలు వేసుకొని వెళ్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

# రైతు మహాధర్నాకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-చివ్వెంల

నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మహాధర్నాకు మండలంలోని కార్యకర్తలు భారీఎత్తున తరలి వెళ్లారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు ఆధ్వర్యంలో 10 వాహనాలలో 100 మంది కార్యకర్తలు రైతు ధర్నాకు వెళ్లారని తెలిపారు. కాంగ్రెస్ సంవత్సర పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్, నాయకులు శిగ వీరస్వామి, శిగ శ్రీను, చిన్న వెంకన్న, ఆంజనేయులు, నగేష్, భయ్యా వెంకన్న, కిషోర్, రాకేష్, మీనయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి నల్లగొండలో జరిగే రైతు మహాధర్నాకు తరలి వెళ్లే వాహనాలకు ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేలా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన రైతు మహా ధర్నా కు ప్రజలంతా మద్దతిస్తున్నారని తెలిపారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో లతీఫ్, సందీప్, కళ్యాణ్, ధర్మపురం గ్రామమాజీ సర్పంచ్ నెమ్మది నగేష్, వేణు ,కక్కిరేణి వెంకటేష్, కార్తీక్ ,నున్న యాదగిరి ,దొంగరి లింగస్వామి, రాజశేఖర్ ,సైదులు పాల్గొన్నారు.

**నూతనకల్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నల్లగొండ పట్టణ కేంద్రంలో జరిగే రైతు మహాధర్నాకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం బయలుదేరారు. ధర్నాకి బయలుదేరిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు, మండల నాయకులు గార్దుల లింగరాజు, చూడి లింగారెడ్డి, బత్తుల సాయిలు గౌడ్ కొచ్చర్ల బాబు, యువజన యువజన నాయకులు కనకటి మహేష్ గౌడ్, రేసు వెంకటేశ్వర్లు, ఉప్పుల వీరు యాదవ్, మొగుళ్ల వెంకన్న జక్కి పరమేష్ కనకటి లింగయ్య, సాగర్ ,విజయ్, యాకయ్య తదితరులు ఉన్నారు



**సూర్యాపేట రూరల్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని మండల పరిధిలోని సోలిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఈదుల యాదగిరి అన్నారు. మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన రైతు మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రైతులకు, పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ సూర్యాపేట అధ్యక్షులు ఎరుకల సూర్యనారాయణ గౌడ్, మాదిగ ఫెడరేషన్ మండల అధ్యక్షులు, సూర్యాపేట ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నర్ర పరమేష్, సోలిపేట యూత్ ఉపాధ్యక్షులు పోలెపాక శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా పైళ్ల సోమిరెడ్డి

**నవతెలంగాణ-మోత్కూర్**

రోడ్లు భవనాల శాఖ,సినిమా ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆదేశానుసారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా పైళ్ల సోమిరెడ్డి, నియమిస్తూ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పైళ్ల సోమిరెడ్డి, మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, మును గోడు ఎమ్మెల్యే, కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్లఐలయ్యకు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డికి, యాదాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డికు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## నివాళులర్పించిన దైద రవీందర్

**నవతెలంగాణ-రామన్నపేట**

మండలంలోని బి తుర్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూలకంటి వెంకటేశ్వరరెడ్డి మాతృమూర్తి జూలకంటి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె భౌతికకాయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సందర్శించారు. పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.నివాళులర్పించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పెసర జాన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చల్లా వెంకటరెడ్డి, చల్లాపిచ్చిరెడ్డి, చిట్టిమాల యాదయ్య, అమ్మనబోలు మాజీ ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు సంక బుడ్డి సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు దోమల గంగరాజు, సంక బుడ్డి మల్లేష్, బెంకట్టి లింగస్వామి, శ్రీనివాస్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు మహాధర్నాకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

**నవతెలంగాణ-మోటకొండూరు**

నల్లగొండ జిల్లాకేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్ వద్ద మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు మండలకేంద్రం నుండి ఆ పార్టీ నాయకులు బయల్దేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులు బొట్లయాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, మాజీ ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు బురాన్, మాజీ ఉపసర్పంచ్ బొట్ల నర్సింహా,సీనియర్ నాయకులు బొట్లకృష్ణ, నియోజకవర్గం యూత్ ప్రధానకార్యదర్శి జీవిలికపల్లి వెంకట్, పైళ్లపద్మారెడ్డి,చాడ నుండి పంబత్ శ్రీధర్‌రెడ్డి, మల్గ సిద్దులు, ఎండి.మహిమూద్, యువజన నాయకులు బొట్ల ప్రశాంత్, భూమండ్ల పరుశరాములు, బాల కృష, కొండమడుగు వీరనర్సింహా, రుద్రమైన సిద్ధు,తదితరులు పాల్గొన్నారు.



## ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

**నవతెలంగాణ-రామన్నపేట**

రామన్నపేట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి గంగుల వెంకట్‌రెడ్డి తన తల్లిదండ్రులైన గంగుల పూలమ్మ శ్రీనివాస్‌రెడ్డిల జ్ఞాపకార్థం మండలంలోని నీర్నెముల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు రూ.10 వేల విలువైన అన్నం ప్లేట్లు, గ్లాసులను మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, గంగుల వెంకటరెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నోముల శివ, రాజు, క్రాంతి, బొల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.



## భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

**నవతెలంగాణ-వలిగొండరూరల్**

ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న నాలుగు పథకాలలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చే రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఎలాంటి షరతులు లేకుండా నిరుపేదలందరికీ ఇవ్వాలని మంగళవారం సీపీఐ (ఎం) గోకారం శాఖ కార్యదర్శి కవిడే సురేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలలో భూమి లేని పేదలని ఉపాధిహామీ చట్టంలో గత ఆర్థిక సంవత్సరంలో వరుసగా 20 పనిదినాలు చేసిన వారినే లబ్ధిదారులుగా గుర్తించడం దారుణమని పేర్కొన్నారు. షరతులు లేకుండా గుంట భూమి లేని పేదలందరికీ ఈ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డ్ బహదూర్‌పేటకు చెందిన వస్పరి సోమక్కకి రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆరో వార్డు బదురుపేట కాంగ్రెస్ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డ్ బహదూర్ పేట కాంగ్రెస్ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, 6వ వార్డ్ కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు, 6వ వార్డు ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శివకుమార్, సీనియర్ నాయకులు కూళ్ల జహంగీర్, పల్లె శ్రీను,వస్పరి బాలనరసయ్య, నరేందర్ రెడ్డి,వట్టిపల్లి వినయ్, అంబటి రాజేష్, హరి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థికసాయం అందజేసిన మాజీ సర్పంచ్

**నవతెలంగాణ-బొమ్మలరామారం**

బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామంలో కొండకోటమ్మ కుమారుడు కొండ సుధాకర్ అనారోగ్యంతో బాధ పడుతూ మరణించగా ఆ కుటుంబాన్ని మంగళవారం తాజా మాజీ సర్పంచ్ బట్కిరి బీరప్ప రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గుజ్జ సత్యనారాయణకు రూ.3వేలు అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



## శివాని ఆర్ట్స్ అవార్డు అందుకున్న స్వచ్ఛంద సామాజిక సేవకుడు కోక భిక్షం

**నవతెలంగాణ-మోత్కూరు**

మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఈసీ సభ్యులు,బీఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ కోక భిక్షం శివాని ఆర్ట్స్, వ్యాస కళాక్షేత్రం వారి ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహి ంచిన కార్యక్రమంలో కోక భిక్షం అవార్డు అందు కున్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లా డుతూ కళాకారులకు, వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించిన వ్యక్తులకు శివాని ఆర్ట్స్ సంస్థ నిర్వాహకులు అవార్డులు ప్రదానం చేశారని తెలిపారు. తాను చేస్తున్న పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను గుర్తించి తనకు అవార్డు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ రామదాసు, నంది అవార్డు గ్రహీత కబీర్ పాల్గొన్నారని తెలిపారు.తన సేవలను గుర్తించి అవార్డు అందించిన శివాని ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు దొంతి శిల్పారెడ్డికి, వ్యవస్థాపకులు బాపనపల్లి పరమేశ్వర్‌కు, వ్యాసకళాక్షేత్రం ఫౌండర్ పెర్ముల వేదవ్యాస్ వెంకటేష్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే సామేలు

**నవతెలంగాణ-మోత్కూరు**

దావూస్ పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి అధిక పెట్టుబడులు తీసుకొచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని, మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రిగా పరిపాలన కొనసాగిస్తూ విదేశాల్లో తిరిగి, అన్ని రాష్ట్రాల్లో కెల్లా, తనదైన శైలిలో తెలంగాణ రాష్ట్రానికి అధిక పెట్టుబడులు తీసుకొచ్చా రన్నారు. దీనివల్ల సుమారుగా 50వేల మందికి పైగా ఉపాధి పొందుతున్నారని తెలిపారు.



# గ్రామీణప్రాంత వ్యవసాయంపై అవగాహన

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాలకు చెందిన 38 విద్యార్థులు గ్రామీణ ప్రాంత వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండలంలోకి వచ్చారని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన వ్యవసాయకళాశాల బీఎస్సీ (వ్యవసాయం), 4 వ సంవత్సరం చదువుతున్న 38 విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం నిర్వహించారు. నాలుగు నెలల పాటు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయంపై అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, ఏరువాక కేంద్రం నుండి ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేస్తారన్నారు. 3 సంవత్సరాల కళాశాల చదువు తరువాత ఇక రైతులకు నేరుగా సేవ చేసే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త బి.మధుశేఖర్,వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్, రమ్య, ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి, అభ్యుదయ రైతు కంచిమల్లయ్య పాల్గొన్నారు.



## స్వర్ణకార సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**నవతెలంగాణ-రామన్నపేట**

రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారుల సంక్షేమం కోసం సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలాచారి, జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి కోరారు. మండల కేంద్రంలోని జీఆర్ఎం ఫంక్షన్‌హాల్‌లో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరి ంచారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.తమిళనాడు తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. స్వర్ణకారుల ఆత్మహత్యలు నివారి ంచాలని, ఆత్మహత్యలు చేసుకున్న ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, 50 ఏండ్లు దాటిన ప్రతి స్వర్ణకారునికి రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.272 జీవో అమలు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్న ఫైవ్‌మేన్ కమిటీ రిపోర్ట్‌ను యథాతథంగా అమలు చేయాలని, కార్పొరేట్ నగల షాపుల మూలంగా ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు తక్షణ సహాయంగా 10 లక్షల రూపాయలు షరతులు లేకుండా పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండూరు సంతోష్ కుమార్‌చారి, కోశాధికారి తంగెళ్లపల్లి గిరిధరాచారి, నాయకులు వెల్దుర్తి రఘునాథ్, చెల్లేటి గోవర్ధనచారి, కన్నెకంటి దాసోజు సంపూర్ణచారి, చెల్లేటి పాండురంగాచారి, రవీంద్రాచారి, విఠలాచారి, సిద్దిరాజు పాల్గొన్నారు.



## లింగయ్య ఆశయాలను సాధిస్తాం

**నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం**

కుక్కల లింగయ్య ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నర్సింహ అన్నారు. మంగళవారం మండలంలోని కోయిలపల్లి గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ నాయకులు కుక్కల లింగయ్య వర్ధంతిసభలో ఆయన మాట్లాడారు. కుక్కల లింగయ్య ఈ ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు.పేద ప్రజలకు ఇండ్లు, స్థలాలు దక్కేవరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించామని కొనియాడారు.ఆయన ఆశయాలను పార్టీ ముందుకు తీసుకుపో తుందన్నారు. మరిన్ని ఉద్యమాల ద్వారానే లింగయ్య ఆశయాలు సాధిస్తామన్నారు. అంతకుముందు ఆయన స్మారక స్తూపం పై జెండా ఎగరవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుక్కల అంజయ్య, చింతకాయల లింగస్వామి,కోల పుల్లయ్య, పొదల నర్సింహ, ఎల్లంపల్లి మారయ్య, చింతకాయల నర్సింహ, చింతకాయల సత్తయ్య,పర్సనబోయిన అంజయ్య,కుక్కలసాయి, చింతకాయల శివ, చింతకాయల శంకరమ్మ, బూడిద సత్తయ్య, కుటుంబసభ్యులు కుక్కల సాలమ్మ కుక్కల పరుశురాం,వర్ణక పాల్గొన్నారు.



## విద్యార్థి దశలోనే సేవాభావం అలవర్చుకోవాలి

**నవతెలంగాణ-యాదగిరిగుట్ట**

విద్యార్థి దశలోనే ప్రతిఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని రెడ్‌క్రాస్ డివిజన్ కమిటీ చైర్మెన్ సద్ది వెంకట్‌రెడ్డి కోరారు. మంగళ వారం యాదాద్రి భువనగిరి జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో భాగమైన జూనియర్ రెడ్‌క్రాస్ సొసైటీ యూనిట్‌ను జిల్లాలో మొట్టమొదటిసారిగా యాదగిరిగుట్ట పట్టణంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో మంగళవారం జూనియర్ రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటర్స్ డాక్టర్.షేక్ హమీద్‌పాష,ఎం.రాజిరెడ్డి, ఎస్.ఉపేందర్‌రావు, ఐలేని రాంరెడ్డితో కలిసి ప్రారంభించారు.నూతనంగా ఏర్పడిన జూనియర్ రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆ తదుపరి సమావేశంలో మాట్లాడుతూ పిల్లలు జూనియర్ రెడ్‌క్రాస్ ఎంతగానో సహాయ పడుతుందన్నారు.జూనియర్ రెడ్‌క్రాస్ పాఠశాలల్లో నిర్వహించబడే సమూహ ఉద్యమం లాంటిదన్నారు.విద్యార్థులలో మానవతావాదం, సమాజసేవ, ఆరోగ్యం భద్రత వంటి విషయాలపై అవగాహన పెంచడం దీని లక్ష్యమన్నారు.అనంతరం మోత్కూరు మెడికల్‌ఆఫీసర్ డాక్టర్ హేమంత్ విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.సీపీఆర్ ఎలా చేయాలో ప్రాక్టికల్‌గా నేర్పించారు.ఈ కార్యక్రమంలో 6 నుండి 10 తరగతుల విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## ఎమ్మార్పీఎస్ సన్నాహక ప్రదర్శనను విజయవంతం చేయాలి

**నవతెలంగాణ- వలిగొండ రూరల్**

ఈ నెల 31న భువనగిరిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగనున్న జిల్లా స్థాయి సన్నాహక ప్రదర్శనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వర్గీకరణకై ఈ నెల 7 వ తేదీ నుండి సూర్యాపేట నుండి కళాకారుల యాత్ర బయలుదేరి మంగళవారం మండలంలోని ప్రొద్దటూరుకు రావడంతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారిని ఘనంగా స్వాగతించారు. భువనగిరి డప్పు మహాప్రదర్శనకు ఈ ప్రాంతం నుండి అధిక సంఖ్యలో పాల్గొని ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దుబ్బదానయ్య, మీసాల గణేష్, కాటసాని శంకర్, ఎర్ర సూర్యం, శ్రీను, రఘు, వెంకటేష్, బాలయ్య, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఐదో మహాసభలను జయప్రదం చేయండి



**నవతెలంగాణ-చౌటుప్పల్**

ఈ నెల 31, ఫిబ్రవరి 1వ తేదీల్లో పోచంపల్లి మండలకేంద్రంలోని ఎస్ఆర్ఎస్ గార్డెన్స్ లో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా ఐదో మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం మండలకార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ కోరారు. మంగళవారం పట్టణకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నాయకులు మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. మహాసభలకు 300 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు తిరిగి వరుణ్‌తేజ్, మండలకమిటీ సభ్యులు రాము, అంజలి, కీర్తన, శివచరణ్, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**నవతెలంగాణ-బొమ్మలరామారం**

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. భూమిలేని నిరుపేదలకు వ్యవసాయ కూలి కింద గుర్తించి ప్రభుత్వమే 12,000 వేలు ఇవ్వాలి, ఈనెల 21 నుంచి 24 వరకు జరిగిన గ్రామ వార్డు సభలో నిరుపేద పేరు కూడా జాబితాలో రాలేదన్నారు. ప్రభుత్వం నిబంధనాల ప్రకారం క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి వాస్తవికంగా పరిశీలన చేయాలన్నారు. కొత్త పాత దరఖాస్తులను పునః పరిశీలన చేసి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్లయ్య ,ఉప్పలయ్య, స్వామి ,యాదయ్య, రమేష్, నరేష్ ,పున్నమ్మ ,నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ గ్రామ సమావేశాలు నిర్వహించాలి

**నవతెలంగాణ-బొమ్మలరామారం**

ఊరుఊరునా ఎర్రజెండా సమావేశాలు నిర్వహించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వెంకటేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ నిరుపేదలను మభ్య పెట్టి, గ్రామ సభలు నిర్వహిస్తున్నారని. ధనికుని మరింత ధనవంతుడిగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. అర్హులందరికీ ప్రతి పథకం అందజేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈసమావేశంలో పిట్టల శంకర్, వడ్లకొండ భారతమ్మ, బుడుమ సంధ్యారాణి, నిమ్మల ఉపేంద్ర, ఇండ్ల చిట్టీ, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ-బీబీనగర్**

మండలకేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో మంగళవారం మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు చింతల శివ, సహాయ కార్యదర్శి రాహుల్ సమక్షంలో ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా బండారు భగత్, కార్యదర్శులుగా లోక్‌దాస్ పవన్, ఉపాధ్యక్షులుగా చక్రి,శ్రీనివాస్,సహాయ కార్యదర్శిగా మణికంఠ విశాల్,కమిటీ సభ్యులుగా యశ్వంత్, నవీన్, వంశీ,ప్రణయ్‌రాజు, గౌతమ్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుల అమరవీరుల ఆశయాలతో ముందుకు వెళ్లాలని స్వాతంత్ర ప్రజాస్వామ్య సోషలిజం లక్ష్యంతో చదువుతూ పోరాడు చదువకై పోరాడు అనే నినాదంతో పోరాటాలు కొనసాగించాలని అన్నారు. దేశంలో అతిపెద్ద సంఘంగా ఉన్నది అని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని సమరశీల పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. విద్యార్థుల చదువులతో. పాటు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాల పట్ల అవగాహనతో ఉండాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసి విద్యను కాషాయీకరణం చేస్తుందని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జాతీయ విద్యా విధానానికి అమలుకు ప్రోత్సహిస్తుందన్నారు.దీనిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.




## వ్యక్తికి రిమాండ్

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**

మద్యం మత్తులో లారీ నడుపుతూ ఇద్దరు వ్యక్తులను క్షతగాత్రులను చేసిన ఘటనలో మంగళవారం నిందితుడు కొండూరి రవీందర్ (40, గ్రామం కొత్తగూడెం మండలం నారాయణపురంకు చెందిన వ్యక్తిపై చౌటుప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.మన్మథకుమార్ సెక్షన్ 110,281 బీఎన్ఎస్,185 ఎంవి యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.కోర్టు అతన్ని జ్యుడీషియల్ కస్టడీకి పంపిందని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్ తెలిపారు.

## రైతు దీక్షకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో జరిగిన రైతు దీక్ష దివాస్ కార్యక్రమానికి ఆలేరు పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో వాహనాలలో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో బీఆంఎస్ పట్టణ ,మండల అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, గంగుల శ్రీనివాస్, పట్టణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రచ్చ రామ్ నరసయ్య కుండే సంపత్, సీనియర్ నాయకులు వస్పరి శంకరయ్య మొరిగాడి వెంకటేష్, కొలుపుల హరినాథ్, చింతకింది మురళి,ఆడెపు బాలస్వామి, పాసికంటి శ్రీనివాస్, జల్లి నరసింహులు, ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, ఎస్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, మైదాంరంగయ్య, వడ్ల శోభన్ బాబు,మొర్తాల రమణారెడ్డి, పంతం కృష్ణ, కూళ్ల వెంకటేష్, సీస సత్తయ్య, బీజన బాలరాజు,పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, చిమ్మి శివమల్లు,జింకల రామకృష్ణ ఉన్నారు.



## రైల్వేట్రాక్ దాటుతుండగా ప్రమాదం

- ఒకరికి గాయాలు

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన మరియదాసు మల విసర్జన కోసం రైల్వేట్రాక్ దాటుతుండగా సోమవారం రాత్రి గుర్తు తెలియని రైలు ఢీకొని కాలు పూర్తిగా విరిగి పోయినది. స్థానికులు రైల్వేపోలీసులకు సమాచారం అందించడంతో ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**నవతెలంగాణ-బొమ్మలరామారం**

మండలంలోని ప్యారవరం గ్రామపంచాయతీ పరిధిలోని గద్దరాల తండాలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మాజీ ఎంపీటీసీ మాందాల రామస్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదన్నారు.ఈ కార్యక్రమంలో ప్యారవరం గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ శ్రీధర్‌గౌడ్, మండల నాయకులు చిమ్ముల సురేష్‌రెడ్డి, భూక్యా మోహన్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-నేరేడుచర్ల



వాసవి వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో రూ. 1లక్షా 20వేలను కందిబండ శాశ్వితకు ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల కాలంలో ఈమె తండ్రి కందిబండ యాదగిరి యాక్సిడెంట్‌లో మరణించారు. విషయం తెలిసి వాసవి క్లబ్ వనితా క్లబ్ దాతల సహాయంతో వసూలు చేసిన రూ.లక్షా ఇరవై వేలు వారి కుమార్తె శాశ్విత పేరు ఫిక్స్ డిపాజిట్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమానికి డిస్టిక్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఐపీసీ గర్నె అరుణకుమారి వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు సెక్రటరీ ఐతా కృష్ణ సుమంతు వనిత క్లబ్ సెక్రటరీ చెరుకు కవిత మరియు డిస్టిక్ హెల్త్ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు కందిబండ శ్రీనివాసరావు, గెల్లి లక్ష్మీనరసింహారావు ప్రో.తడకమళ్ళ స్వామి, గొల్ల సుధాకర్, మా శెట్టి సైదయ్య, గుండా సత్యనారాయణ, ఊట్కూర్ నటరాజ్, జూలూరు అశోక్, పాల్వాయ్ కృష్ణమూర్తి, గజ్జల కోటేశ్వరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిని దుర్భాషలాడిన వారిపై ఫిర్యాదు

నవతెలంగాణ- కట్టంగూర్

మండలంలోని పామనగుండ్ల గ్రామపంచాయతీ కార్యదర్శి తేలుసూరి జయసుధ పై దుర్భాషలాడిన అదే గ్రామానికి చెందిన వ్యక్తిపై మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పంచాయతీ సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఇటీవల నిర్వహించిన గ్రామసభలో గ్రామానికి చెందిన బండారు లక్ష్మమ్మ పంచాయతీ కార్యదర్శి జయసుధను ఇష్టారీతిగా దుర్భాషలాడారని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ కాసిం ప్రధాన కార్యదర్శి సతీష్ లు ఎస్సై రవీందర్ కు ఫిర్యాదు చేశారు వారి వెంట మండల పంచాయతీ కార్యదర్శులు వడ్లకొండ అశోక్ , శ్రీధర్ రెడ్డి, వెంకటేష్ జయసుధ ఉన్నారు.

# ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వాస్పత్రుల సేవలు

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ -నాగార్జునసాగర్



నల్గొండ జిల్లాల్లో ప్రయివేటు ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వాస్పత్రులు వైద్య సేవలు అందిస్తున్నాయని అందులో నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా హాస్పిటల్ కూడా అలాగే సేవలందిస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు . మంగళవారం నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ఏరియాస్పత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆసుపత్రిలోని మెడికల్ సామాగ్రిని ,రిజిస్టర్లను పరిశీలించారు . నెలకు ఎన్ని కానుపులు అవుతున్నాయి, ఎన్ని ఆపరేషన్ జరుగుతున్నాయి, వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు . అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రిలో ప్రైవేటు ఆసుపత్రిలో ఉండే విధంగా అధునాతనమైన పరికరాలు ఉన్నాయన్నారు .ఉన్నారు సుమారు రోజుకు 200 నుండి 250 వరకు పైగా ఓపి ఇక్కడ డాక్టర్లు చూస్తున్నారని, నెలకు సుమారు 30 నుండి 335వరకు కాన్పులు నిర్వహిస్తున్నారని తెలిపారు .నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఆశా వర్కర్లు లేరని తమ దృష్టికి వచ్చిందని త్వరలోనే ఆశ వర్కర్లు ఏర్పాటు చేసే విధంగా చూస్తామన్నారు . అంబులెన్స్ కు డ్రైవర్ పోస్టుకు ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం నుండైనా జిల్లా కలెక్టర్ నిధుల నుండి మంజూరు అయ్యేలా చూస్తామన్నారు . నాగార్జునసాగర్ సాగర్ పైలాన్ కాలనీలోని బస్తీ దవఖాన నిర్మాణం పూర్తి అయిన ప్రారంభం చేయలేదని స్థానిక విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆసుపత్రి గురించి తనకు తన దృష్టికి రాలేదని తెలుసుకుంటానని తెలిపారు. ఆమె వెంట పెద్దవూర తాసిల్దార్ సరోజినీ పావని , ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి ,కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరికృష్ణ ,డాక్టర్ భాను ప్రసాద్ నాయక్ తదితరులు ఉన్నారు .

## మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలుగు రాష్ట్రాల సామాజిక ఉద్యమాల సృష్టికర్త మంద కృష్ణమాదిగకు ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా మంగళవారం పట్టణకేంద్రంలోని జాతీయ రహదారిపై ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి ఆధ్వర్యంలో మంద కృష్ణమాదిగ చిత్రపటానికి ఆ సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో 30 సంవత్సరాలుగా అనేక సామాజిక ఉద్యమాలను సృష్టించి ఉద్యమ ఫలాలను ప్రజలకు అందించిన గొప్ప వ్యక్తి మంద కృష్ణమాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్టు చైర్మన్ బోయ రామచందర్, ఎంఆర్‌పీఎస్ నాయకులు బద్రి లింగయ్య, చింతల సాయిలు, కట్టెల లింగస్వామి, బొడ్డు శ్రావణ్‌కుమార్, చీమకండ్ల శ్రీనివాస్, ఎర్ర శంకర్, బోదుల యాదగిరి, ఎర్ర శ్రీధర్, ముత్యాల గణేశ్, బన్నీ, మధు పాల్గొన్నారు.

## శాగం నాగిరెడ్డికి నివాళులు

నవతెలంగాణ -తిరుమలగిరి సాగర్

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రానికి చెందిన శాగం నాగిరెడ్డి పెద్దకర్మకు మంగళవారం బుసిరెడ్డి ఫౌండేషన్‌చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించి ,వారి కుటుంబ సభ్యులు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శాగం పెద్దిరెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, బుర్రి రామిరెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, నాగెండ్ల సీతారాంరెడ్డి, నాగెండ్ల భాస్కర్ రెడ్డి, శాగం వెంకటరెడ్డి, శాగం కోటిరెడ్డి, పల్ రెడ్డి లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, నితిన్, వెంకట్‌పాల్గొన్నారు.

## పన్నాల నర్సమ్మకు నివాళులు

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

మండల ఏనుగులదోరి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ పన్నాల యాదగిరి రెడ్డి మాతృమూర్తి పన్నాల నర్సమ్మ మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో వడ్డే భూపాల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు యానాల రాంరెడ్డి , వైస్ ఎంపీపీ శిగ విష్ణు గ్రామ శాఖ అధ్యక్షుడు పులిజాల నరసింహారావు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పన్నాల దయాకర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పన్నాల లచ్చిరెడ్డి ,బిక్షం రెడ్డి ,కృష్ణారెడ్డి నర్సిరెడ్డి మాధవరెడ్డి ,లింగస్వామి శంకర్ ఉన్నారు

## ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - నాంపల్లి

మండలంలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన షేక్ బాబూమియా మంగళవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సయ్యద్ గఫార్ మృతుని నివాసానికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బచ్చనబోయిన రమేష్, గునేబోయిన యాదయ్య, మల్లయ్య, రాములు, బచ్చనబోయిన కొండల్, వంగూరి సైదులు, మాద రమేష్, ఉడుత పర్వతాలు, ఎడ్ల వెంకన్న, శ్రీరాములు, మేకలరాజు, కర్నాటి అంజి, పల్లె క్షత్రయ్య, చందుపాషా, సైదు సేన్, హస్సేన్, బారి యాదయ్య, టేకులపల్లి వెంకన్న, ఎరుకల వెంకటేష్, ఎడ్ల చంద్రయ్య, ఎడ్ల అంజి, పెద్దులు, మదగోని మారయ్య, ఉడుత యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామానికి చెందిన యామిరెడ్డి సునీత వివాహిత ఆరోగ్యం బాగా లేనందున ఆసుపత్రికి వెళ్లి ఆపరేషన్ చేయించుకునేందుకు సరిపడ డబ్బులు లేకపోవడంతో తనతో కలిసి పదవ తరగతి వరకు కలిసి చదువుకున్నటువంటి కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్ననాటి స్నేహితుల గ్రూపులో ఆపదలో ఉన్న ఆదుకోండి అని ఒక మెసేజ్ పెట్టగా స్పందించిన పెద్ద మనసు చేసుకొని స్నేహితులు ఎవరికి తోచినంత వారు తలా వింత కొంత నగదును జమ చేసుకొని సోమవారం నల్లగొండ పట్టణంలోని సంరక్ష హాస్పిటల్లో చికిత్స పొందుతున్నటువంటి తోటి స్నేహితురాలు సునీతకు 26,300 రూపాయల నగదును అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా బాధితురాలు స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపింది. నగదును అందజేసిన వారిలో స్నేహితులు సుధారాణి, శ్రీలత, అనిల్, వెంకటయ్య, నాగమణి తదితరులు ఉన్నారు.

## బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, క్రీడలను నిర్వహించారు. మంగళవారం ఈ సందర్భంగా గెలిచిన వారికి సోమవారం బహుమతులను ప్రదానం చేశారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు పంది నరేష్, గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కూరాకుల బాలు, అరూరి పవన్, ఎస్ఎఫ్ఐ గ్రామ శాఖ అధ్యక్షులు అరూరి ప్రణీత్, రైతు సంఘం జిల్లా నాయకులు అరూరి శ్రీనివాస్, జిఎంపీఎస్ జిల్లా నాయకులు నెలికంటి నరసింహ, మాజీ ఎంపీటీసీ దేశబోయిన స్వరూపనరసింహ, గీతా కార్మిక నాయకులు నాతి వెంకట్రామయ్య, కార్మిక సంఘం నాయకులు అరూరి దుర్గయ్య రైతు సంఘం నాయకులు, సుర్కంటి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులకు గురి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, పీఈటీలను సస్పెండ్ చేయాలి

నవ తెలంగాణ -క్లాక్ టవర్



మధ్యాహ్న భోజన పథకం కార్మికులను వేధింపులు, భయాందోళనకు గురి చేస్తూ వంట చేయనీయకుండా అడ్డుకుంటున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలను వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ, మునుగోడు సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా విద్యాధికారి బిక్షపతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు మండలం కొంపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోయపర్తి సుజాత బోయపర్తి సుగుణమ్మ బోయపర్తి అంజమ్మ అను కార్మికులు మధ్యాహ్న భోజన పథకంలో సుమారుగా 18 సంవత్సరాల నుంచి ఎలాంటి రిమార్కులు లేకుండా పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నారన్నారు. బిల్లులు సకాలంలో రాకపోయిన పిల్లలకు రుచికరమైన భోజనం అందిస్తూ పథకంలోపనిచేస్తున్న కార్మికులను ఉపాధ్యాయులు తమకు కూడా విద్యార్థులతో పాటు గుడ్లు పెట్టమని అనేకమార్లు ఇబ్బందులకు గురి చేస్తే తట్టుకోలేక కొంతకాలం గుడ్లు ఉపాధ్యాయుల కు వారంలో మూడుసార్లు 25 గుడ్లు అందించి భారం పెరగడంతో తాము పెట్టమని చెప్పడంతో తమపై ప్రధానోపాధ్యాయులు, పీఈటీ కక్ష పెంచుకున్నారన్నారు. గత కొంతకాలంగా వేధింపులకు గురి చేస్తూ ఈ నెల 25 నుండి వంట చేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తూ పోలీసులను పెట్టి పాఠశాలకు రానివ్వకుండా అడ్డుకుంటున్నారన్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పవలసిన ఉపాధ్యాయులచే వంట చేయిస్తూ కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న ఉపాధ్యాయులపై ప్రభుత్వం కఠినమైన తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు రాజ్యలక్ష్మి కార్మికులు బోయపర్తి సుగుణమ్మ బోయపర్తి అంజమ్మ బోయపర్తి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ వాఖ్యలను ఉపసంహరించుకోవాలి



నవ తెలంగాణ-సూర్యాపేట

మాజీ ప్రధాని, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ఇందిరా గాంధీతో పాటు ప్రజాయుద్ధనౌక గద్దర్‌ల పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వాఖ్యలను ఉపసంహరించుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ డిమాండ్ చేశారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద చేపట్టిన బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే ఖబర్దార్ అని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామనే అహంకారంతో నోటికి ఎదివస్తే అది మాట్లాడితే సహించేది లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరు, ఫోటోతో ఇందిరమ్మ సంక్షే పథకాలను పేద ప్రజలకు అందిస్తుంటే బిజెపి నాయకులు ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ పట్ల ఆయన మాట్లాడిన తీరు సరైంది కాదని ఇలాంటి వాఖ్యలు పునరావృతమైతే బయట తిరగనివ్వమని ఖబర్దార్ అని హెచ్చరించారు. బండి సంజయ్ చేసిన వాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ ను బయట తిరగనివ్వరన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నియోజకవర్గ అధ్యక్షులు జావిద్ బేగ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బొడ్డు సాయి, నాయకులు నాగుల వాసు, రుద్రంగి రవి, శబరి, పందిరి మల్లేష్, సాజిద్, శివ, నాని,సమీర్,నరేష్, అనిల్, సుదీర్, నాగారజు, మణికంఠ, రాపర్తి శ్రీనివాస్, సమీర్, వీరయ్య పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ కార్యాలయంపై దాడి అమానుషం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మార్కెట్ యార్డ్ కార్యాలయంపై దాడి అమానుషం అని టీఎన్జీవో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు బాల్ శెట్టి మధు బాబు. అన్నారు. అచ్చంపేట మార్కెట్ యార్డు కార్యాలయం పై విధ్వంసకర దాడి చేసిన సంఘటన కు నిరసిస్తూ మంగళవారం స్థానిక మార్కెట్ యార్డు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూధరల విషయంలో హెచ్చు తగ్గులకు కార్యదర్శి కి గాని, సిబ్బందికి గాని ఎటువంటి సంబంధం ఉండదన్నారు. ఆయా పరిస్థితులను బట్టి హెచ్చు తగ్గులను సమీక్షించి సమన్వయం చేస్తారు కాని ధరలతో సంబంధం ఉందన్నారు. అనాలోచితంగా కార్యాలయంపై దాడి చేయడం చైర్ పర్సన్ , కార్యదర్శి, సిబ్బంది పై భౌతిక దాడులు చేయడం సరైంది కాదన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## చెరువుగట్టు జాతరకు మంత్రులను ఆహ్వానించిన వేముల వీరేశం

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

బంజారాహిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులను మంగళవారం కలిసి వారి చేతుల మీదుగా ఫిబ్రవరి 2వ నుండి ప్రారంభమయ్యే చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆహ్వాన పత్రాన్ని ఇరువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వం విప్ బీర్ల ఐలయ్యను సోమవారం హైదరాబాదులో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి ముకుందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్‌గౌడ్ సోదరి వివాహపత్రికను అందజేసి వివాహానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తత్తరి గిరి,బుడుమ నరేష్ ,సాయిగౌడ్,మహేష్, నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలో టాయిలెట్స్ ధ్వంసం

నవతెలంగాణ అర్వపల్లి



మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం పాఠశాలలో టాయిలెట్స్ పరికరాలను ధ్వంసం చేసిన ఆకతాయి పిల్లలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీసీ చైర్‌పర్సన్ కాగితాల కరుణశ్రీ, ఉపాధ్యాయురాలు జి ఇందిర తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతుల కోసం అభివృద్ధికి దాతల సాయంతో కృషి చేస్తున్నారని ఆకతాయిలు పాఠశాలలో ఉన్న మౌలిక వసతులను ధ్వంసం చేస్తున్నారని అన్నారు. వెంటనే వారిని గుర్తించి చర్య తీసుకోవాలని, గతంలో పాఠశాలలో ఫ్యాన్లు విద్యుత్ సంబందించిన బోర్డులు ధ్వంసం చేశారని గుర్తు చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా చూడాలన్నారు.

## జాతీయస్థాయి తైక్వాండో పోటీలో చౌటుప్పల్‌కు ట్రోఫీ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ పట్టణానికి చెందిన సాయి స్పోర్ట్స్ క్లబ్ విద్యార్థులు ఈనెల 25,26 బెంగళూరులో జరిగిన జాతీయస్థాయి తైక్వాండో పోటీలో 16 మంది విద్యార్థులకు పథకాలు లభించాయి.పది మంది బంగారు పతకాలు, ఆరుగురు రజిత పథకాలు లభించాయని కోచ్ నందగిరి శివసాయి మంగళవారం తెలిపారు.తెలంగాణ క్యాతిని మరింత ప్రదర్శించాలని ఏసీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు.జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన విద్యార్థులకు చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అభినందించారు. చౌటుప్పల్ విద్యార్థులు జాతీయస్థాయిలో పతకాలు ట్రోఫీని సాధించడం గర్వకారణంగా ఉందనిఏసీపీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మధకుమార్, సాయి స్పోర్ట్స్ క్లబ్ ఇన్‌స్ట్రక్టర్ రిషికేష్ హేమంత్, మత్స్యగిరి ప్రణీత్, తూర్పునూరి మల్లేష్‌గౌడ్,అంతటి రాజేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆటో డ్రైవర్లు చూసుకోవాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకొనే బాధ్యత ఆటో డ్రైవర్లకు ఉందని యాదగిరి గుట్ట సీఐ రమేష్,ట్రాఫిక్ సీఐ ఏలకొండ కృష్ణ కోరారు సోమవారం రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా గుట్టలో ఆటో డ్రైవర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుట్ట వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఓవర్‌లోడ్‌తో వెళ్లొద్దన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి ఆటోలు నడపవద్దని కోరారు. సెల్‌ఫోన్ మాట్లాడుకుంటా డ్రైవింగ్ చేయొద్దన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ రాజు ,ఎంటీవో సాయి కృష్ణ ,ఇమ్రాన్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## మునుగోడు అభివృద్ధిపై మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దినసరి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు.మునుగోడు నియోజవర్గంలో జరుగుతున్న కొత్త రోడ్ల నిర్మాణం నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు.గ్రామీణ నియోజకవర్గమైన మునుగోడులో జరుగుతున్న కొత్త రోడ్ల నిర్మాణము,మరమ్మత్తులు,మౌలిక సదుపాయాల కల్పన పై ప్రత్యేకంగా చర్చించారు.నియోజకవర్గంలో ఏడు మండలాలు రెండు మున్సిపాలిటీలు భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులపై నియోజకవర్గ మ్యాప్‌తో కులంకుశంగా చర్చించారు.ఉమ్మడి నల్గొండజిల్లాలోని అతిపెద్ద నియోజకవర్గం మునుగోడుకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి అధిక నిధుల మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## అక్రమంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను వెనక్కి పంపించాలని వినతి

నవతెలంగాణ- చింతపల్లి



చింతపల్లి మండలంలో అక్రమంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారి వారి పాఠశాలకు పంపించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిలువేరు నారాయణ ముసుగు ఆనంద్ బాబు మంగళవారం మండల విద్యాధికారి ఎస్ అంజయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా, తమ సొంత ప్రయోజనాల కోసం హైదరాబాదుకు దగ్గరగా ఉన్న చింతపల్లి మండలానికి అనేకమంది ఉపాధ్యాయులు అక్రమంగా వచ్చి పనిచేస్తున్నారన్నారు.

**అక్రమంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలు**

1బి.నాగేంద్రమ్మ ఎస్‌జీటీ ఎంపీపీఎస్ గన్యా నాయక్ తండా, కొండపండ్లపల్లి మండలం నుండి ఎంపీపీఎస్ పోలేపల్లి రాంనగర్ లో పనిచేస్తున్నారు. 2. ప్రియాంక ఎస్‌జీటీ,ఎంపీపీఎస్ నేల్వలపల్లి నుండి ఎంపీపీఎస్ పోలేపల్లి రాంనగర్ లో పనిచేస్తున్నారు . 3. శైలజ ఎస్‌జీటీ, ఎంపీపీఎస్ దాసర్లపల్లి, నేరడు కొమ్ము మండలం నుండి ఎంపీపీఎస్ గోడకొండ్లలో పనిచేస్తున్నారు . 4. గీత ఎస్‌జీటీ, ఎంపీపీఎస్ ఖిల్లా బజార్, దేవరకొండ మండలం నుండి ఎంపీపీఎస్ గొడకొండ్లలో పనిచేస్తున్నారు . 5. శిల్ప, ఎస్‌జీటీ ఎంపీపీఎస్ చెరుకుపల్లి, డిండి మండలం నుండి ఎంపీపీఎస్ గోడకొండలో పనిచేస్తున్నారు . 6. జ్యోత్స్న, ఎస్‌జీటీ ఎంపీపీఎస్ చింతపల్లి నుండి ఎంపీపీఎస్ ఖిల్లా బజార్, దేవరకొండ మండలంలో పనిచేస్తున్నారు. ఈ ఉపాధ్యాయులందర్నీ వారి వారి పాఠశాలలకు పంపించి అక్కడ చదువుకుంటున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## వాసవి మాత దేవాలయంలో సామూహిక కుంకుమార్చన

నవతెలంగాణ-సూర్యాపేట

వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాలను పురస్కరించుకొని సామూహికంగా మహిళలతో కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 2వ రోజు సందర్భంగా మంగళవారం స్థానిక శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సుమారు 120 మంది మహిళలు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, వాసవి మాలాధారణ నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్, కల కోట లక్ష్మయ్యలు మాట్లాడారు. నేడు బుధవారం 102 కలశములతో మాలధారణ స్వాములతో శోభాయాత్ర నిర్వహించి శ్రీ వాసవి మాతకు మహా అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30న పెద్ద ఎత్తున సాయంత్రం శోభయాత్ర నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, తోట శ్యాంప్రసాద్, పోలా రాధాకృష్ణ, వెంపటి శబరినాథ్,ఈగ దయాకర్, బిక్కుమల్ల కృష్ణ, నూక రవిశంకర్, మంచాల శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, గుండా శ్రీధర్, రాచర్ల కమలాకర్, తోట రమేష్, మీలా వంశీ, బజ్జూర్ శ్రీనివాస్, డోగుపర్తి ప్రవీణ్, గుమ్మడవెల్లి శ్యామ్, యామ సంతోష్, వంగవీటి రమేష్, సింగరకొండ ప్రదీప్ కుమార్ ,చిలుకల స్వాతి శ్రీనివాస్, సింగిరికొండ కరుణశ్రీ, దేవరశెట్టి ఉమారాణి, తెడ్లపల్లవి, లకుమారపు పద్మ, తెడ్ల రాధిక, పోలా సుధామని, కలకోట అనిత, తేడ్ల పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎకనామిక్స్ ఫోరమ్ ఆన్‌లైన్ కోచింగ్ రిజిస్ట్రేషన్ ఫీజు తగ్గింపు

నవ తెలంగాణ -క్లాక్ టవర్

ద్వారా జె.ల్, సెట్, నెట్ తో పాటు గ్రూప్ 2 ఎకానమీ 3వ పేపర్ రెండు మోడల్ టెస్ట్ లను సీబీటీ ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం సీపీజీఈటీ ఎకనామిక్స్ కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైంది. విద్యార్థుల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని రిజిస్ట్రేషన్ ఫీజ్ ను రూ.1000 నుండి రూ. 300 లకు తగ్గించారు. ఎకనామిక్స్ ఎంట్రెన్స్ రాసే విద్యార్థులు nalgondaeconomicsforum.org నమోదు చేసుకోవాలని ఎకనామిక్స్ ఫోరం ప్రెసిడెంట్ డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. వివరాలకు 9490138118, 7013774141 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com


## చిన్నారులను ఆశీర్వదించిన పాండు రంగారెడ్డి

**నవతెలంగాణ-పెద్దవూర**

మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు తుంగతుర్తి గ్రామానికి చెందిన నడ్డి నరేష్ యాదవ్ -కవిత ఆహ్వానం మేరకు పుత్రుడు నడ్డి ఈశ్వర్ యాదవ్ ని మంగళవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్,పాండురంగారెడ్డి హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,ఉడతా మహేష్ యాదవ్,జానపాటి సత్యనారాయణ, జానపాటి కోటేష్, మేకల శివ,రామకృష్ణారెడ్డి,వెంకటయ్య,గజ్జల తదితరులు పాల్గొన్నారు.



## మార్వాడీలు మోసం చేసిన బాధితులకు అండగా ఉంటాం

**నవతెలంగాణ-యాదగిరిగుట్ట**



యాదగిరిగుట్ట పట్టణంలో మార్వాడీల చేతుల్లో మోసపోయిన కుటుంబాలకు అండగా ఉంటామని కాంగ్రెస్, సీపీఐ, బీజేపీ నాయకులు తెలిపారు . బాధిత కుటుంబాల రిలే నిరాహార దీక్షలకు వారు సంఘీభావం తెలిపి మాట్లాడారు. జితేందర్‌సింగ్ అనే వ్యాపారి స్థానికుల నుండి బంగారం కుదవ పెట్టుకొని, అధిక వడ్డీ ఆశ చూపి డబ్బులు తీసుకుని మోసం చేశాడన్నారు.పోలీసు అధికారులు తక్షణం నిందితున్ని అదుపులోకి తీసుకొని బాధితులకు న్యాయం చేయాలన్నారు.ప్రస్తుతం ఉన్న మార్వాడి వ్యాపారులు కూడా ఎటువంటి లైసెన్సు లేకుండా అక్రమ వ్యాపారం చేస్తున్నారని వారిపై కూడా విచారణ చేపట్టాలన్నారు.బాధితులకు న్యాయం జరిగే వరకు అందరం సమిష్టిగా పోరాడుతామని తెలిపారు.సంఘీభావం తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్,సీపీఐ నాయకులు కళ్ళెం కృష్ణ,ఐ పేరబోయిన మహేందర్, పేరబోయినబంగారు,బీజేపీ నాయకులు కరే ప్రవీణ్, బెలిదే అశోక్ తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**నవతెలంగాణ-పెద్దవూర**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలు, గదులు, హాస్పిటల్ లో ఉన్న ల్యాబ్ ను,ఓపి రిజిస్టర్‌ను పరిశీలించి ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని సంబంధిత మెడికల్ అదికారిడాక్టర్ నగేష్ ను అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు.ఈ నెల గర్భిణీ స్త్రీలు ఎంతమంది కాన్పు కోసం ఉన్నారో వైద్యాధికారి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు ఆసుపత్రులలో ప్రసవాలు గురించి ఆరా తీశారు. ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను, మాత, శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, సాధారణ ప్రసవాల పట్ల అవగాహన పెంచుతూ, ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు. అనంతరం ఫార్మసీ స్టోర్ తనిఖీ చేశారు. అత్యవసర మందుల నిల్వలు సరిగా మైంటైన్ చేయాలని, అలాగే కుక్క కాటు, పాము కాటు, మందులు ఎల్లప్పుడు అందుబాటులోఉంచుకోవాలని ఫార్మసిస్ట్‌ను ఆదేశించారు.నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి నెలరోజుల్లో పనులు పూర్తి చేయాలని సంబందిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఆమె వెంట మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్, తహసీల్దార్ సరోజ పావని, ఎంపీడీఓ సుధీర్ కుమార్ సీహెచ్ ఓ శ్రీనివాస్, సూపర్ వైజర్లు జయకుమారి, సువర్ణ కుమారీ, స్టాఫ్ నర్సులు నిర్మల, ఝాన్సీ, ల్యాబ్ అసిస్టెంట్ ఉదయ్, ఫార్మా సిస్టు రంజిత్ ఉన్నారు.

## చెట్లను నరకడం పట్ల ఫైన్

**నవతెలంగాణ-అర్వపల్లి**



మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో ప్రభుత్వ అనుమతి లేకుండా గ్రామ పంచాయితీ కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో గతంలో నాటిన వృక్షమును నరికినందుకు ఫైన్ విధించారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల ప్రకారం బోసు ఎల్లయ్యకు రూ.3000లు ఫైన్ విధించి వసూలు చేయడం ఎంపీవో గోపి, తెలియజేశారు. వారివెంట పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ పరశు రాములు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు బానిసలవ్వొద్దు

- కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

**నవతెలంగాణ-కోదాడటౌన్**



విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని కోదాడ డీఎస్‌పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయిల నిర్మూలనపై అనంతగిరి మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో భాగంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ డీఎస్పీ మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు సేవిస్తే తలెత్తే దుష్పరిణామాలను వివరించారు. జీవితంలో విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని, ఇదే సమయంలో విద్యార్థులు భవిష్యత్‌పై ఒక లక్ష్యం ఏర్పరచుకుని సాధించేందుకు కష్టపడాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసకావద్దని, అదే సమయంలో తల్లిదండ్రులు కూడా పిల్లల నడవడికను ప్రతిరోజు గమనించాలన్నారు.విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు సైతం కచ్చితంగా పాటించాలని, వాహనాలను అతివేగంగా నడుపుతూ ప్రమాదాలకు గురి కావద్దని, సూచించారు. సైబర్ నేరగాళ్ల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులు బ్యాంక్ సమాచారం అడిగితే ఇవ్వవద్దని అనుమానం వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, ఎస్సై నవీన్ కుమార్, కళాశాల వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఏవో పాండురంగ ప్రసాద్, భూపతి రావు, ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎంవి శివప్రసాద్, జాతీయ సేవా సంస్థ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు పోలీస్ కళాబృందం ఇంచార్జ్ ఎల్లయ్య అధ్యాపకులు విద్యార్థుల పాల్గొన్నారు.



## దైద రవీందర్ పరామర్శ

**నవతెలంగాణ-నకిరేకల్**

ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటున్న నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడు రంగారెడ్డి, ఆయన సతీమణి ఇరువురిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మజీద్, వంటేపాక నక్షత్, సతీష్, సైదులు తదితరులు ఉన్నారు .

## చందుపట్ల ఆలయంలో ఘనంగా పూజలు

**నవతెలంగాణ-నకిరేకల్**

చందుపట్ల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఘనంగా 16 రోజుల పండుగ కార్యక్రమం నిర్వహించారు. గోదా భక్తమండలి సభ్యులు గోదారంగనాథ స్వామికి పుష్పమాలాలు, తులసి మాలలు, ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మేడవరపు కిషన్ రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలలో పిచ్చి మొక్కల తొలగింపు

**నవతెలంగాణ-నకిరేకల్**



నకిరేకల్ పట్టణంలోని నాలుగో వార్డులోని ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తా చెదారాన్ని కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర ఉపాధ్య క్షురాలు, కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది సహకారంతో శుభ్రం చేయించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది ఉన్నారు.



## ఉత్తమ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అవార్డు అందుకున్న తరుణ్

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

నార్కట్‌పల్లితహశీల్దార్ ఆఫీస్ లో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న కొండ .తరుణ్ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా నల్లగొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో అవార్డు అందుకున్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**నవతెలంగాణ-చిట్యాల**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శాలివాహన సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నీలకంఠం నరేష్, ప్రధాన కార్యదర్శి ఊట్కూరు రమేష్ ,కోశాధికారి నీలకంఠం కృష్ణయ్య కమిటీ సభ్యులుగా సిలువేరు సత్తయ్య నీలకంఠ ముత్తయ్య నీలకంఠం లింగస్వామి ,సిలివేరు బాలకృష్ణ, ఊట్కూరు నరసింహా నీలకంఠం రాజు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడూరు చంద్రం ,తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో పారదర్శకత పాటించాలని వినతి

**నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలని కోరుతూ దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ హనుమంతురావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు.రాజకీయ జోక్యం లేకుండా జనాభా ధమాషా ప్రకారం మాత్రమే గ్రామాలలో రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టాలని, అప్పుడు మాత్రమే నిజమైన అర్హత ఉన్న గ్రామాల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం జరుగు తుందన్నారు. అలాగే పారదర్శకత ఉంటుం దన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఉపసర్పంచుల ఫోరమ్ మాజీ జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదివి ప్రతిభ కనబరచాలి

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**



విద్యార్థులు లక్ష్యంతో చదివి ప్రతిభ కనబరచాలని మండల విద్యాశాఖ అధికారి ఆర్. నాగేశ్వరరావు నాయక్ అన్నారు. మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా ఈనెల 24వ తేదీన నల్లగొండ పట్టణంలోని విద్య శిక్షణ సంస్థ డైట్ కార్యాలయం నందు నిర్వహించినటువంటి పోటీల్లో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు బొడ్డుపల్లి స్పందన ఉపన్యాసంలో జిల్లా ప్రథమ ప్రతిభ కనబరచగా, మహియా నిషాద్ వ్యాసరచనలో, ఆర్. అలేఖ్య పాటల పోటీల్లో పాల్గొని జిల్లా ద్వితీయ ప్రతిభ కనబరిచారు ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరేడ్ గ్రౌండ్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్చంద్ర పవర్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెమొంటోళ్లను అందుకున్నారు. మంగళవారం పాఠశాలలో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచినటువంటి పాఠశాల విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి ఆర్. నాగేశ్వర నాయక్, ఉపాధ్యాయులు ఎం. జనార్ధన్ రెడ్డి, కే. శ్రీధర్, జి. అంజనేయులు, కే. శ్రీనివాసులు జాన్ నాయక్, బాలాజీ, బి. శ్రీనివాసచారి, అశోక్ కుమార్, సరస్వతి, సువర్ణ, నీరజ, అనురాధ శ్రీదేవి బాబు, శివప్రసాద్ రెడ్డి, నాగార్జున, నరసింహ, గణేషు, నజీరుద్దీన్ ,యాదయ్య, సైదులు, వెంకట్ తదితర ఉపధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు పట్టణంలోకి రాక ప్రయాణికుల ఇబ్బందులు



**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు ఆలేరు నియోజకవర్గంలోకి ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని, ఆలేరా ఖిలాఫక్ష కమిటీ కన్వీనర్ పసుపు నూరి వీరేశం ప్రభుత్వాన్ని ,ఆర్టీసీ అధికారులను నిలదీశారు. ఆలేరు మండలకేంద్రంలో మంగళ వారం 'నవతెల ంగాణ'తో మాట్లా డారు. ఆలేరు నుండి రోజుకు వందలాది మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సు ద్వారా ఉప్పల్, హైదరాబాద్ ,వరంగల్ ప్రయాణం చేస్తున్నారన్నారు.సరిపోను బస్సులు ఆయా డిపోలకు చెందిన అధికారులు వేయకపోవడంతో, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారన్నారు.గతంలో వరంగల్ రీజియన్ సంబంధించిన దాదాపు 40 డీలక్స్ బస్సులు ఆలేరుకు వచ్చేవని, ఈ మధ్య ఆర్టీసీ అధికారులు ఈ డీలక్స్ బస్సులు ఆలేరులో హాల్టింగ్ అధికారికంగా ఎత్తివేయడం ప్రయాణికుల గోస వర్ణనాతీ తమన్నారు.రాత్రి అయితే ప్రైవేట్ వాహనాలని ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. రూ.500 ఒకవేళ వరకు చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అన్ని రకాల బస్సులు ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## పెన్షనర్ల సమస్యలపై ప్రత్యక్ష ఆందోళన

**నవతెలంగాణ-హుజూర్ నగర్**



రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగక తప్పదని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు మంగళవారం హుజూర్నగర్ పెన్షనర్ల సంఘం కార్యాలయంలో జరిగిన పెన్షనర్ల పితామహుడు డీఎస్ నకార విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం పెన్షనర్ల జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. పెన్షనర్ల సమస్యలను గురించి ప్రభుత్వానికి ఇప్పటికే పలు మార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని దాటవేస్తున్నారు అన్నారు. మార్చి వరకు ప్రభుత్వం గడువు అడిగిందని అప్పటివరకు నూతన పిఆర్సి పెండింగ్లో ఉన్న డిఏ లు విడుదల చేయాలన్నారు. డిఎస్ నకార విగ్రహానికి కావలసిన 35వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇచ్చిన బెల్లంకొండ రామలక్ష్మి ఆయన అభినందించారు. మార్చిలో కోదాడలో రాష్ట్రస్థాయిలో ఉత్సవాలు జరపటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి బొల్లు రాంబాబు నాయకులు చెన్నై సోమయ్య పూర్ణచంద్రారెడ్డి లక్ష్మారెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రశేఖర్ ఎంఎస్ ఎన్ రాజు కెవిఎన్ మూర్తి. అంకతి అప్పయ్య. మోయుముద్దీన్ దేవదానం ధర్మరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పెన్షనర్ల సంఘం కార్యాలయానికి 40 కుర్చీలను బహుకరించిన ఊస పురుషోత్తం సత్యనారాయణను సన్మానించారు.

## ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఐదవ మహాసభల జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

**నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి**

జనవరి 31,ఫిబ్రవరి1 తేదీలో పోచంపల్లిలో జరిగే ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు కోరారు. మంగళవారం పోచంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఐదవ జిల్లా మహాసభ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. అధ్యాయనం-పోరాటం అనే ఆచరణాత్మక నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో 1970 ఏర్పడి నాటినుండి నేటి వరకు విద్యారంగా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తూ దేశంలోని అగ్రగామి విద్యార్థి సంఘంగా ఉందన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విద్యారంగంలో మతోన్మాద భావాలు చూపిస్తూ దేశ విశ్వ విద్యాలయంలో అభ్యుదయ భావజాలంపై దాడులను పెంచు తుందన్నారు. శాస్త్రీయ విధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పూకటి పురాణాలు వల్లించి వారి మెదడులను ముద్దుపరిచే విధానాలను అవలం బిస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయాంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు విద్యార్థుల తోటి కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ తరుణంలోని ఎస్ఎఫ్ఐ ఐదవ మహాసభలు పోచంపల్లి వేదికగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాసభలకు విద్యావేత్తలు ,ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు మధు, దుబ్బాక జగన్,జిల్లా కమిటీ సభ్యులు తీగుల శ్రీనివాస్,శివాని,శుభ,పావని, తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధున్ని తప్పించబోయి పల్టీ కొట్టిన లారీ

**నవతెలంగాణ-గరిడేపల్లి**



మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామ శివారులో ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న కల్వర్టు వద్ద మంగళవారం సాయంత్రం వృద్ధుడిని తప్పించబోయి ప్రమాదవశాత్తు సిమెంట్‌లోడు లారీ పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడనప్పటికీ తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. హుజూర్‌నగర్ నుంచి గరిడేపల్లి వైపుకు వస్తున్న సిమెంట్ లోడ్ లారీ కీతవారిగూడెం గ్రామ శివారులో ఉన్న కల్వర్టు వద్దకు రాగానే ఒక వృద్ధుడు అడ్డు రావడంతో అతన్ని తప్పించబోయిన డ్రైవర్ సడన్ బ్రేక్స్ వేయడంతో ఆ భారీ వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కకు పల్టీ కొట్టింది. క్యాబిన్లో ఉన్న డ్రైవర్ క్లీనర్లకు కూడా అదృష్టవశాత్తు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. డ్రైవర్ చాకచక్యంతో వృద్ధుడి ప్రాణాలు కాపాడాడు. వృద్ధుడి ప్రణాలు కాపాడిన లారీ డ్రైవర్‌ని అందరూ అభినందించారు.

## మారయ్యను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

ఇటీవల వెన్ను చికిత్స జరిగి తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నార్కట్పల్లి కమ్యూనిస్టు (సిపిఎం) పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు మంద మారయ్యను నార్కట్పల్లి మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, మాజీ మండల అధ్యక్షులు సట్టు సత్తయ్య పరామర్శించారు ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల రాములు ,యానాలా రాంరెడ్డి , వేముల నర్సింహా , రాధారపు బిక్షపతి నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ , ప్రజ్ఞాపురం సత్యనారాయణ , సమద్ బండారు చందు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి

**నవతెలంగాణ-చిట్యాల**

జీవితాంతం తన ఆట ,మాట పాటలతో ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజల కోసం పోరాడిన మహనీయుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై పద్మశ్రీ అవార్డు విషయంలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ జనవరి 31 గద్దర్ జయంతి లోపు బహిరంగ క్షమావణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ డిమాండ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన గురించి మాట్లాడే నైతిక అర్హత సంజయ్ కి లేదని తక్షణమే కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని లేని పక్షంలో ఫిబ్రవరి 1 నుండి బండి సంజయ్ ని ఈ రాష్ట్రంలో ఎక్కడ కూడా తిరగకుండా ఎమ్మార్పీఎస్ తో పాటు యావత్ తెలుగు ప్రజలు గద్దర్ అన్న అభిమానులతో కలిసి అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు.

**IN THE COURT OF THE 3rd ADDL. DIST.JUDGE-CUM-FAMILY COURT JUDGE AT NALGONDA**
**G.W.O.P.No. 3 of 2025**

**Between:-**
Sayyed Karishma
And
Petitioner
The Regional Provident Fund Commissioner, Regional Provident Fund Office, Barkathpura, Hyderabad & another
Respondents
**To,**
To whom so ever may concern

Take notice that the above named petitioner filed the above G.W.O.P against respondent No. 1 to appoint her as guardian to the minors SAYYED SAKINA BEE @ **Sakinabi** & SAYYED NAFEES AHMAD and accord permission to receive the amounts payable by the respondent No.1 towards the P.F. amounts of deceased 'Sayyed Imamvali' and the case is posted on 17-02-2025 for appearance.

Therefore, hereby informed to whom so ever may concern having any objection, be present on **17-02-2025** at 10-30 A.M in person or through pleader failing which the matter will be decided against you in your absence.

**"BY ORDER OF THE COURT"**
**A. SATISH KUMAR**
**ADVOCATE, NALGONDA**
**Cell. No.9440102109**

**IN THE COURT OF XII ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD**
**I.A.No. 65 OF 2022**
**IN**
**A.S.No. 1 OF 2018**

Between:
**K. Narsing Rao(died) per Lrs & Others**
...Petitioners/Appellants
**A N D**
**Jamalpur Ramchaderji & Others**
...Respondents/Respondents
To,
**R-5: Netti Vidyasagar,**
S/o. Bidhamallaih, Aged 54 years, R/o. Venkateshwara Colony, Nakerkal Nalgonda District.

Please take notice that the above Petitioners/Appellants filed above Petition under Order 41 Rule 19 & Sec 151 of CPC to set aside the dismissal order Dt. 15.12.2022 and Restore/Re-Admit the appeal suit. You are hereby summoned to appear before the Hon'ble Court on **12/02/2025 at 10.30 A.M.** If you failed to appear the above matter will be decided as per law.

**// By the Order of the Court //**
**P. RAMCHANDER, Advocate,**
F.No.B, Ist Floor, Chiranjeevi Apts., Block-1, West Marredpally, Secunderabad-500026. Cell: 92465 37118

**IN THE COURT OF THE HON'BLE I ST ADDL JUNIOR CIVIL JUDGER.R.DISTRICT : AT :: HAYATHNAGAR**
**O.S.No. 25 of 2025**

Between: -
Smt. Sri. Vuyyala Sugunamma & others ... Plaintiffs.
AND
1.The Tahsildar, Abdullapurmet Mandal, R. R District
2.The Tahsildar, Chityal Mandal, Nalgonda District
All Concerned.
...Defendants
To,
1. The Tahsildar, Abdullapurmet Mandal, Abdullapurmet, Ranga Reddy District. 2. The Tahsildar, Chityal Mandal, Nalgonda District. 3. All Concerned.
Defendants No 1 TO 3

Please take notice that the Petitioner filed the above Suit for LEGAL HEIRS of the deceased Sri Vuyyala Sathaiah he had owned and possessed a the Open plot No. 60, admeasuring 203 Sq. Yards or its equivalent to 169.72 Sq. mtrs in Sy Nos 52,53 and 54, Situated at Pedda Amberpet Village and grampanchayath,Now Pedda Amberpet Muncipality, Hayathnagar Mandal (Previously )Abdullapurmet Mandal (Prasently ) R.R District which is bounded by:NORTH:25 ft Wide Road, SOUTH:Plot No 66, EAST:Plot No.61, WEST:Neighbors Plots (hereinafter referred to as suit schedule "A" property, property) And has got the schedule property i.e. the Open plot , admeasuring 393 Sq. Yards or its equivalent to Sq. mtrs in Sy No 54,Situated at Yelikatta Village,Chityal Mandal, Nalgonda District WHICH IS bonded by:NORTH:12ftwide Road, SOUTH: Vuyyala Venkatesham Plot,EAST:12 ft wide Road, WEST:K.RamReddy LAND,(hereinafter referred to as suit schedule "B" property, property)the Properties of the deceased Sri Vuyyala Sathaiah in the said case you arrayed as Respondents where in you are required to enter appearance personally or through an Advocate on **06-02-2025** at 10:30 A.M. in the above said Court., failing which the matter will be decided basing on the documents available on record in your absence.

**//By Order of the Court//**
**A.VIJAYBHASKER REDDY,**
**P.RAMALINGAM,**
**S.ANJANEYULU,**
**Advocates,**
# Shop No.5, C.V Complex, Above Bata Showroom, Sagar Road, Hastinapuram – 079, Ph:9948425444.